

# నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ముస్తాబైన పోలీస్ పేరేడ్ గ్రౌండ్**
**జెండావిష్కరించనున్న మంత్రి పువ్వాడ**
**ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, సీపి**



**ఖమ్మం, ఆగస్టు 14(మనం బ్యూరో) :** 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం జరుగనున్నాయి. ఈ మేరకు ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ ముస్తాబైంది. రాష్ట్ర రవాణా శాఖబ్రూ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భద్రత, బందోబస్తు, పోలీసుల కవాతు రిహార్సల్స్ తదితర ఆంశలపై అధికారులతో చర్చించారు. జెండా ఆవిష్కరణ,ముఖ్య అతిధి ప్రసంగం ఆనంతరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను అధికారుల పర్యవేక్షణ వుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఏసీపీ గణేష్, ఎస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్,ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, తాసిల్దార్ శైలజ, ఆర్ఐ లు కామరాజు, శ్రీశైలం, తిరుపతి, సిఐలు స్వామి, సత్యనారాయణ, కుమారస్వామి, అశోక్, శ్రీధర్, సతీష్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.




# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం | 15 | ఆగష్టు | 2023 | పేజీలు : 10


**లోపలి పేజీల్లో..**


## ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**కలెక్టర్ విపి గౌతమ్**

వివరాలు 10లో..

## వేజ్ బోర్డు ఏరియర్స్ చెల్లింపులో జాప్యమెందుకు

**– 23నెలల కార్మికుల కష్టార్జితాన్ని ఖజానాలో దాచుకుంటారా..?**
**– వర్కర్స్ యూనియన్ నేతలు జి.వీరస్వామి, వంగా వెంకట్...**5లో



## మున్నేరుపై కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ ప్రారంభం

**ఖమ్మం, ఆగస్టు 14(మనం బ్యూరో) :** ఖమ్మం మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.180 కోట్లతో బ్రిడ్జి పనులకు టెండర్ కు ఆహ్వానం పలికింది. ఈ నెల 28వ తేదీ వరకు టెండర్లు స్వీకరించనున్నారు. రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషితో శరవేగంగా నిర్మాణ పనుల ప్రక్రియ ప్రారంభమైంది. త్వరలో మంత్రి కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి చేతుల మీదగా కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన జరుగనుంది.

# పంద్రాగస్టు వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 14 (మనం ప్రతినిధి):** జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక జిల్లా ప్రజలకు 77 స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం ప్రగతి మైదానంలో కలెక్టర్ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల విద్యార్థులచే నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమాలకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. స్టాల్స్ పరిశీలించిన కలెక్టర్ ఆయా శాఖల శాఖ పరంగా జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉదయం 20 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ తదుపరి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రగతి మైదానానికి చేరుకోవాలని చెప్పారు. ఉదయం 11 గంటలకు ప్రగతి మైదానంలో ముఖ్య అతిధి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రభుత్వ విప్ ప్రసంగిస్తారని చెప్పారు. అనంతరం పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి ప్రశంషా పత్రాలు, స్టాళ్లు సందర్శన, అసెట్స్ పంపిణీ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మసూదన్ రాజ్, ఎఎస్పీ విజయ్ కుమార్, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సంజీవరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, మహిళా సంక్షేమ అధికారి సబిత, బిసి సంక్షేమ అధికారి ఇందిర, ఆర్డిఓ శిరీష, తహసిల్దార్ పుల్లయ్య, ఏఓ గన్యా తదితరులు పాల్గొన్నారు.

**మహనీయుల స్ఫూర్తితో**

# అద్భుత ప్రగతి

**అట్టడుగు వర్గాలకు స్వాతంత్ర్య ఫలాలు – అభివృద్ధి ప్రధాత కేసీఆర్**
**ప్రజలకు ఎంపీ నామ నాగేశ్వరరావు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు**



**ఖమ్మం , ఆగస్టు 14(మనం బ్యూరో) :** స్వాతంత్ర్యం సాధనలో అలుపెరగని పోరాటం చేసిన మహనీయులను , త్యాగధనులను స్ఫరించు కుంటూ బీఆర్ఎస్ లోక్సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల ఇచ్చిన స్ఫూర్తితో సమాజ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ భక్తుల, అమరవీరుల ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో సాతంత్ర్య ఫలాలు అట్టడుగు వర్గాలకు అందించిన ఘనత తెలంగాణ సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నిర్ధేశకత్వంలో 9 ఏళ్లలో తెలంగాణలో అద్భుత ప్రగతి ఆవిష్కృతమైందని అన్నారు. అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణా దేశానికే దిక్సూచిగా మారిందని అన్నారు. రైతును రాజుగా చేసిన ఘనత ఒక్క కేసీఆర్కే దక్కిందన్నారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంట్ , రుణమాఫీ, మిషన్ కాకతీయ వంటి సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణ దేశంలోనే నెంబర్వన్గా దూసుకు పోతుందన్నారు. కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే ఇంతటి ప్రగతి సాధ్యమైందని నామ పేర్కొన్నారు. అతి స్వల్పకాలంలోనే కేసీఆర్ వల్ల తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానానికి చేరుకోవడం జరిగిందన్నారు. అప్పులు రీపేమెంట్,వడ్డీల చెల్లింపుల్లో తెలంగాణ దేశానికే మార్గదర్శిగా ఉందని స్వయంగా కాగ్ వెల్లడిరచిందని గుర్తు చేశారు.అభివృద్ధి పనులకు కేటాయింపులు, ఖర్చులో తెలంగాణ దేశానికే రోల్మోడల్గా నిలిచిందన్నారు. ప్రజల ఆదాయాన్ని పెంచడంతో 10లో..

# విద్యుత్ బిల్లుల వసూళ్లలో దౌర్జన్యం



**తిరుమలాయపాలెం, ఆగస్టు 14 (మనం న్యూస్):** గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండలంలో కాకరవాయి, జూపేడ,బచ్చోడు, బచ్చోడు తండా, గ్రామలలో సోమవారం ఉదయం సుమారు 8 గంటల నుండి బచ్చోడు పరిధిలోని పెండింగ్ లో ఉన్న కరెంటు బిల్లులను వసూలు చేయడం కోసం విద్యుత్ అధికారులు కొందరు ఆయా గ్రామం పరిధిలోని ఉన్నటువంటి విద్యుత్తును ఆఫ్ చేసి మరి ఇంటింటికి తిరిగి విద్యుత్ బిల్లులు వసూలు చేస్తున్నారు. దానిలో భాగంగా కొందరు వినియోగదారులు సగటు కాలంలో చెల్లిస్తున్నప్పటికీ మరికొందరు వినియోగదారులకు ఆశ్చర్యపోయే బిల్లులు రావడంతో వాటిని ఒక్కసారి చెల్లించ లేకుండా నెలకు 1000 నుండి 1500 రూపాయల చొప్పున చెల్లిస్తు... వస్తున్నారు. అయినప్పటికీ విద్యుత్ అధికారులు మాత్రం లేదు లేదు మొత్తం బకాయిని చెల్లించాల్సిందే అని విద్యుత్ వినియోగదారులపై కొన్ని ఇండ్లలో నీ వైర్లను కత్తిరించుకొని తీసుకొని వెళ్తున్నారు.

**అప్పుడు సమాధానం చెప్పలేక మౌనం ఎందుకు...!**

కొన్ని మీటర్లకు గాను విద్యుత్ బిల్లు రావలసిన నెల నెలసరి బిల్లు కంటే అదనం గా నాలుగు రెట్లు ఎక్కువ వచ్చినప్పుడు ఆ బిల్లు తీసుకొని ఆ గ్రామ పరిధిలో ఉన్న విద్యుత్ అధికారులను ఒక లైటు ఒక ఫ్యాను మాత్రమే మేము వాడేది వాటికి 5550 రూపాయల బిల్లు రావటం ఏంటని వారిని నిలదీశారు. వారు ఆ బాధితులకు సమాధానం చెప్పలేక మౌనంగా ఉన్నారు. అంటే బిల్లు కట్టించుకోవడమే కానీ అధికంగా ఎందుకింత బిల్లు వస్తుందని చెక్ చేయాల్సిన బాధ్యత వారికి లేదా అని సదరు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**విద్యుత్ మీటర్ లేకున్నా విద్యుత్ వినియోగిస్తుంటే అక్కడ మౌనమెందుకు...?**

కొందరు వినియోగదారులు విద్యుత్ మీటర్లు లేకున్నా విద్యుత్ వినియోగిస్తుంటే అధికారులు చూస్తూ ఉంటున్నారు. దానికి కారణం లేకపోలేదు తాత్కాలికంగా పనిచేసే కొందరు విద్యుత్ అధికారులు విద్యుత్ మీటర్ ఇప్పిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసి విద్యుత్ మీటర్ ఇవ్వమని అడగగా నువ్వు అయితే విద్యుత్ వాడుకుంటున్నావు కదా వాడుకో ఎవరైనా వచ్చి నిన్ను ఏమైనా అంటే నన్ను అడుగు నేను వాళ్ళని మేనేజ్ చేసుకుంటాలే అని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

**ఆ అధికారం వాళ్లకు ఉంటుందా...?**

కుటుంబ ఇబ్బందుల వల్ల అధిక బిల్లు రావడంతో అప్పుడు కొంచెం అప్పుడు కొంచెం విద్యుత్ బిల్లులు కట్టుకుంటూ పోతూనే ఉన్నా. ఒకవేళ ఎంతో కొంత ఆగితే ఆగొచ్చు అయినా గాని రెండు మూడు రోజులు గడువు ఇవ్వండి అని అడిగినా కూడా నేను చెప్పే సమాధానం వినకుండా విద్యుత్ పోల్ ఎక్కి మా విద్యుత్ వైర్లని కట్ చేసే అధికారం వారికి ఎవరు ఇచ్చారని ప్రజలు విద్యుత్ అధికారులను నిలదీస్తున్నారు. అయినా రైతులకు బావుల దగ్గర విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు పదేపదే వారి చుట్టూ తిరిగి ఎంత బ్రతిమిలాడిన పట్టించుకోని విద్యుత్ అధికారులు ఇంటి కరెంటు బిల్లు కట్టలేదని మేము కొనుక్కున్న వైర్లను ముక్కలుగా కత్తిరించుకునే అధికారం వాళ్లకు ఎవరిచ్చారు. ఇంటి విద్యుత్ వైర్లను కత్తిరించకపోయిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు మండిపోతున్నారు.

**లైన్మెన్ చారి దురుసు ప్రవర్తన వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు....!**

చారి అనే లైన్మెన్ బాధ్యత గల కొలువు చేసుకుంటూ సదరు ప్రజలు కట్టే జిఎస్టి ట్యాక్సీలు పన్నుల వల్లనే కొలువు చేసే ప్రతి ఒక్కరికి జీతాలు వస్తున్నాయి అన్ని మరిచి ప్రజలపై దురుసుగా ప్రవర్తిస్తూ ఆయన తప్పులను ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నాడు. విద్యుత్ బిల్లులు వసూలు చేయడానికి వచ్చిన చారి బచ్చోడు గ్రామంలో ఓ ఇంట్లోకి గుట్కా నమ్ములుకుంటూ వెళ్లి గుట్కా నములుకుంటూ పక్కనే ఉన్న గోడకు ఉమ్మి పెండింగ్ లో ఉన్న విద్యుత్ బిల్లు కట్టమని ఇంటివారిని ఆడిగాడు. బిల్లు ఈ రోజు సాయంత్రం వరకు కడుతంలేగాని మీరు గుట్కానీ ఎందుకు గోడపై అలా ఉమ్మారు అని అడగ్గా సాయంత్రం లేదు పాడు లేదు మొత్తం ఇప్పుడు కట్టాల్సిందేనని విద్యుత్ సప్లై వచ్చు వైర్లను కత్తిరించి వెళ్తున్నా తరుణంలో యజమాని వైర్లు కట్ చేసే అధికారం నీకు ఎవరు ఇచ్చారని అడగ్గా అధికారం మాకు కేసీఆర్ ఇచ్చిండు, కరెంటు బిల్లులు కట్టకుంటే వైర్లు కట్ చేయమని కేసిఆరే చెప్పాడని ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా తాను చేసిన తప్పులను ప్రభుత్వం పైకి రుద్దే ప్రయత్నం చేస్తూ ప్రజల దృష్టి మళ్లిస్తున్నాడు. అసలే ఎలక్షన్స్ సమయం దగ్గర పడుతున్న సమయంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు అనేక పథకాలు ప్రవేశపడుతూ ప్రజలకు చేరే విదంగా అవి అమలు చేస్తున్న సమయంలో ఇలాంటి అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తూ తీరును గ్రామ టిఆర్ఎస్ నాయకులు ఖండిస్తూ తక్షణమే చారి అనే లైన్మెన్ పై చర్యలు తీసుకొని అతన్ని సస్పెండ్ చేయాల్సిందిగా కోరుకుంటున్నారు.

# భవిష్యత్ లో చక్కగారాణించాలంటే పాఠశాల విద్యనే చక్కని పునాది : ఎంపీడీఓ సిలార్ సాహెబ్



**మధిర,ఆగస్ట్14(మనం న్యూస్):** మధిర మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాలలో గత ఏప్రిల్ లో పదవ తరగతి పూర్తి చేసుకున్న మెరిట్ విద్యార్థులకు దాతలు గడ్డమణుగు సత్యనారాయణ రావు, గడ్డమణుగు వెంకటరమణారావులు వారి తల్లితండ్రులు గడ్డమణుగు నరసింహారావు, కమలమ్మల జ్ఞాపకార్థం ఎంపీడీఓ సిలార్ సాహెబ్, ఎమ్ఇఓ వై ప్రభాకర్, రిటైర్డ్ ఎంపీడీఓ మాధవరపు నాగేశ్వరావుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీవి సాయి కృష్ణమాచార్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలంటే పాఠశాల విద్య కీలకం అని పేర్కొంటూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే అన్ని రంగాల్లో రాణిస్తారని, చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎటువంటి ఒత్తిడి లేని చదువు నేర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం మధిర మండలంలోని వివిధ పాఠశాలకు కావలసిన భౌతిక వనరులను సమకూరుస్తూ, చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తున్న రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరావు మాట్లాడుతూ మధిర మండలంలోని మాటూరు గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని, అటువంటి గ్రామంలో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తూ తల్లి తండ్రులకు,గ్రామస్థులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థుల త్రాగునీటి అవసరం కోసం మోటార్ మరియు పైప్ లైన్ నిమిత్తం ఏడువేల ఐదువందల అరవై తొమ్మిది రూపాయల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగింది.మెరిట్ విద్యార్థులకు సాయి వినయ్, సిద్దార్థ, భవ్యశ్రీ, ఉపేంద్ర లకు నగదు బహుమతులు అందించడం జరిగింది. అనంతరం దాతల సహకారంతో పాఠశాల విద్యార్థులకు గ్రామస్తులకు స్వీట్ ప్యాకెట్లు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ మాధవరపు అశోక్, టెక్నికల్ అసిస్టెంట్ అనిల్, విలేజ్ సెక్రటరీ కృష్ణారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాల ప్రదర్శన



**ఏన్కూరు, ఆగస్ట్ 14(మనం న్యూస్):** ఆజాదీకా అమృత్ కాల్ మహోత్సవంలో భాగంగా భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురువేయాలన్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు సోమవారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ ఆధ్వర్యంలో ఏన్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని మండల కేంద్రంలో ప్రదర్శన చేశారు. ప్రధాన కూడలిలో జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించారు. అనంతరం బీజేపీ నాయకులు ఏన్కూరులో ఇంటింటికి తిరిగి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నరుకుల్ల వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు, దళిత మోర్చా మండల అధ్యక్షుడు రెంటపల్లి నారాయణ, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దుద్దుకూరు కార్తీక్, మండల నాయకులు వజినపల్లి దర్గయ్య, ఏర్పుల భిక్షం కొడబాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 14 (మనం న్యూస్):** మండలంలో అర్హత కలిగిన వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ డిమాండ్ చేశారు సోమవారం మండల కేంద్రంలో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య భవనంలో జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం వషపొంగు వీరన్న అధ్యక్షతన జరిగింది యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పాల్గొని ప్రసంగించారు శ్రీను మాట్లాడుతూ మండలంలో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని వెయ్యి మంది పైగా ఎదురుచూస్తున్న ఇంతవరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయడం లేదని ఈ యొక్క పెన్షన్ల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకునే నాధుడు లేడని ఇప్పటికైనా అర్హులైన వారందరికీ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కొత్త పెన్షన్లు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు దరఖాస్తు చేసుకొని కార్యాలయాల్లో దరఖాస్తులు ఇచ్చి ఇంతవరకు ఆన్లైన్ కూడా కాలేదని వారు పోతున్నారు ఎలక్షన్ దగ్గరకు వస్తున్న కొద్దీ వివిధ స్కీములు ప్రకటిస్తున్న ప్రభుత్వం పెన్షన్లు మాత్రం మంజూరు చేయటం లేదని ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి మంజూరు చేయకపోతే వారందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు యొక్క కార్యక్రమంలో సిపిఎం నాయకురాలు అల్లి యశోద సోము వశ పొంగు రాము పోలబోయిన వెంకన్న కొమ్ము నాగేశ్వరరావు బచ్చలకూరి రాములు వెంకన్న ముత్తయ్య స్వాతిముత్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు మరమ్మతులు

## విద్యుత్ శాఖ కి రైతుల కృతజ్ఞతలు



**తిరుమలాయపాలెం, ఆగస్టు 14 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల గ్రామాలైన హైదర్ సాయి పేట, పడమటి తండా, రావిచెట్టు తండా, తిప్పారెడ్డిగూడెం, కుమ్మరి తండా, రాకాసి తండా, మున్నేటి పరివాహక ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు గత కొద్ది రోజుల క్రితం వరద ఉధృతి కి ఏరుపొంగి మున్నేరు పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మోటర్లు నీటిలో మునిగిపోవడం జరిగింది దీని ద్వారా రైతులు అనేక ఏళ్ల తరబడి ఉన్నటువంటి సమస్యలను విద్యుత్ శాఖ అధికారులు దృష్టిలో పెట్టుకొని పాత ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో,కొత్త ట్రాన్స్ఫార్మర్లను (విద్యుత్ నియంత్రికలను) ఏర్పాటు చేయడం జరిగింది... ఈ ట్రాన్స్ఫార్మర్లను నిర్మించడానికి విద్యుత్ శాఖ సిబ్బంది అధికారులు రేయింపగలు కష్టపడి పనిచేయడం జరిగింది..ఏఈ, ఏడి , డిఈ పలుమార్లు ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఏటికి దగ్గరలో ప్రమాద స్థలంలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్లను ఒడ్డుకు వీలుగా ఉండేటట్టు, ఏరు ఎంత ఎత్తులో వచ్చినా గాని ఎటువంటి ప్రమాదాలు తలెత్తకుండా ఉండేలా ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. విద్యుత్ శాఖ సిబ్బంది సహకారంతో అధికారులు చేసినటువంటి ఈ పనికి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామసర్పంచ్ మట్టా కరుణ , కృష్ణారావు, రైతులు విద్యుత్ శాఖ ఖమ్మం సూపరిటెంట్ ఆఫ్ ఇంజనీర్ సురేందర్‌కు, డిఈ ఓపి ఖమ్మం రూరల్ సిహెచ్ నాగేశ్వరరావుకు ఏ డి ఈ బి రామకృష్ణకు, ఏఈ బి రవికుమార్‌కు, విద్యుత్తు శాఖసిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

# గృహలక్ష్మి పథకాన్ని రేషన్ కార్డు లేని వారికీ వర్తింపచేయాలి



**మధిర,ఆగస్ట్14(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకాన్ని రేషన్ కార్డ్ లేని వారికి కూడా వర్తింపచేయాలనిమధిర తాసిల్దార్ కి వినత పత్రాన్ని జనసేన ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మధిర నియోజకవర్గం నాయకులు శివరామకృష్ణ తో పాడుతూ జనసేన పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే గృహ లక్ష్మీ పథకం ప్రవేశపెట్టిందో ఆ గృహలక్ష్మి పథకం రేషన్ కార్డు ఉన్న వారికే గృహలక్ష్మి పథకం వర్తింపజేసిద్దని అధికారులు చెప్తా ఉన్నారు అదేవిధంగా ఇళ్ల స్థలాలు లేని వారికి కూడా గృహ లక్ష్మీ పథకం వర్తింపచేయదని అధికారులు చెప్తా ఉన్నారు ఈ సమస్య గత సంవత్సరం క్రితం జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గుర్తించి రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని ఆ దేశాలు మేరకు తెలంగాణ జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, తక్షణం రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఈ తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షల పై చీలుకు అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలని మధిర నియోజకవర్గంలో గత సంవత్సరం క్రితం అధికారుల అధికారుల దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు అని జనసేన పార్టీ ఎప్పుడు ప్రజా సమస్యల మీద పోరాడుతూ ఉండిద్దని ప్రజల పక్ష నిలబడిందని అర్హులైన వారందరికీ గృహ లక్ష్మీ పథకం వర్తింపచేయాలని ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జనసేన పార్టీ ను డిమాండ్ చేస్తా ఉన్నాం స్థానిక ఎమ్మెల్యే బట్టి విక్రమార్క జడ్పీ చైర్ పర్సన్ లింగాల కమల్ రాజు ప్రజలుతో ఓట్లు ఎపిచ్చుకోవటం కాదు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది ప్రజల సమస్యలు పట్టించుకోవాలని జనసేన పార్టీ వారిద్దరిని అడుగుతా ఉంది లేనిపక్షంలో ప్రజా సమస్యల మీద ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు పుల్లారావు , మధిర మండల నాయకులు పగడాల పవన్ , మండల నాయకులు రవితేజ, రవి ,సాయి , అనిల్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

## – జిల్లా ఎస్సీ వెల్ఫేర్ శాఖాధికారిణి డి అనసూర్య

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 14 (మనం ప్రతినిధి):** 2023 24 విద్యా సంవత్సరంలో విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ద్వారా అర్హులైన ఎస్సీ విద్యార్థులకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని డి అనసూర్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా యూఎస్ఏ, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్ ,యూకే, సింగపూర్, జపాన్, సౌత్ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో చదువుకునేందుకు ఈ పథకం కింద అర్హత ఉందని అనసూయ తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం ఐదు లక్షలకు మించరాదని, కుటుంబంలో ఒక విద్యార్థిని విద్యార్థికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కొరకు ఫౌండేషన్ డిగ్రీ ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, ప్యూర్ సైన్సెస్, అగ్రికల్చర్ సైన్సెస్, మెడిసిన్ మరియు నర్సింగ్, సోషల్ సైన్సెస్, హ్యూమానిటీస్ కోర్సులలో ఉత్తీర్ణత శాతం 60 శాతం ఉండాలని, పీహెచ్డీ కోసం పీజీ ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, ప్యూర్ సైన్సెస్, అగ్రికల్చర్ సైన్సెస్, మెడిసిన్ మరియు నర్సింగ్, సోషల్ సర్వీస్, హ్యూమానిటీస్ కోర్సులలో ఉత్తీర్ణత శాతం 60 శాతం ఉండాలని, విద్యార్థి టోఫెల్, ఐ ఈ ఎల్ టి ఎస్, జి ఆర్ ఈ, జిఎంఏటి, పి టి ఈ లలో అర్హత సాధించి ఉండాలని, విద్యార్థి అర్హత కలిగిన విదేశాలలో గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి అడ్మిషన్ పొంది ఉండాలని, విద్యార్థి తగిన పాస్పోర్ట్ కలిగి ఉండాలని, విద్యార్థి వయసు 35 సంవత్సరాలకు మించరాదని అన సూర్య తెలిపారు.

విద్యార్థులు హెచ్టి టిపిఎస్://తెలంగాణ ఈపాస్ డాట్ కామ్ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్లో సెప్టెంబర్ 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఆన్లైన్ చేసుకున్న దరఖాస్తులను జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో ఐ డి ఓ సి ( కలెక్టరేట్) భవన సముదాయంలోని రూమ్ నంబర్ ఎస్ 27లో సమర్పించాలని ఆమె తెలిపారు.

# మాటల గారడీతో మభ్యపెడుతున్న పాలకులు

## సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.రమ



**ఇల్లందు, ఆగస్టు 14 (మనం న్యూస్) :** ఇల్లందులో గల ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో సోమవారం పి డి ఎస్ యు, రాష్ట్ర సహాయ కార్యదర్శి బి నరసింహారావు అధ్యక్షతన రచన ఎలా చేయాలి అనే అంశంపై ముచ్చటగా మూడో రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ రాష్ట్ర ప్రజా పందా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కే రమ మాట్లాడుతూ ఇల్లందులో గల ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో ఆగస్టు 12 ,13, 14 తేదీలలో నిర్వహిస్తున్న పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు మూడవరోజు కొనసాగాయి.'రచన ఎలా చేయాలి'అనే క్లాసు ను సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. రమ బోధించారు దేశంలోని సామాజిక ,ఆర్థిక ,రాజకీయ అసమానతలకు, దోపిడి, పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా, సమ సమాజ స్థాపన కోసం జరిగే ప్రజా పోరాటాల్లో విద్యార్థులు క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కెసిఆర్, దేశంలో నరేంద్ర మోడీ విద్యార్థులనే కాకుండా అన్ని వర్గాల ప్రజలను సైతం తమ మోసపూరిత వాగ్దానాలతో, మాటల గారడీలతో మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సమాజాన్ని పట్టి పీడిస్తున్న కుల, మత, మనువాద బ్రాహ్మణీయ భావజాల రుగ్మతలను రూపుమాపేందుకు భావి భారత పౌరులైన విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని అలవర్చుకోవాలని అన్నారు.'నిర్మాణం– పని విధానం' అనే క్లాసు ను పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్ పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే సంధ్య అధ్యక్షతన బోధించారు. అనంతరం విద్యారంగంపై పలు తీర్మానాలు ఆమోదించుకొని, భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్. యు. యూనివర్సిటీల కోఆర్డినేషన్ జాతీయ కన్వీనర్ ఎస్. నాగేశ్వరరావు పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.ఆజాద్, ఉపాధ్యక్షులు కాంపాటి పృథ్వీ, నరేందర్, భాస్కర్, ఎస్ అనిల్, సహాయ కార్యదర్శులు స్వాతి, సాయి, రాష్ట్ర నాయకులు వెంకటేష్, నరేష్, నరేందర్ ,సుమంత్, హలీం పాషా ,తిరుపతి, దీపిక ,పవిత్ర, గణేష్, అషూర్, అనిల్, నవీన్, కావ్య ,సీతారాం, అజయ్ తో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

# నా మట్టి .. నా దేశం

## పట్టణం లో తిరంగా ర్యాలీ



**మధిర,ఆగస్ట్14(మనం న్యూస్):** ప్రధానమంత్రి మోడీ పిలుపునందుకుని అమృత్ మహోత్సవల్లో స్వతంత్రం కోసం పోరాడిన యోధులను గుర్తు చేసుకుంటు, వాళ్ళను గౌరవించటం జరిగింది, అలాగే దేశ రక్షణ కోసం, కుటుంబాలకు దూరంగా ఉంటు, తమాప్రాణాలనే పణంగా పెట్టి దేశమత సేవలో పనిచేసి రిటైడ్ అయిన మాజీ సైనికలను, (జవాన్ )లను గుర్తు చేసుకుంటు వాళ్ళను గౌరవించటం లాటి కార్యక్రమాలు చేయటం చాలా సొంతోషం అని, మా చేతులమిదిగా, దేశ సేవా చేసిన పెద్దలను గౌరవించే భాగ్యం కలగాచెసిన ప్రధాని నరేంద్రమోడీ కి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము.ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, పట్టణం అధ్యక్షులు పాపట్ల రమేష్, మండలం అధ్యక్షులు గుండా శేఖర్ రెడ్డి,జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కాసిన నాగభూషణం, ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కనపర్తి ప్రకాష్,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కె. రాము,బిజెపి సీనియర్ నాయకులు సోమేశ్వరావు, మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్లపల్లి. మోహనరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ,బత్తినేని నాగభూషణం,పట్టణ ఉపాధ్యక్షులు సాయిరామ్,రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**మధిర, ఆగస్ట్ 14(మనం న్యూస్):** మధిర పట్టణ పరిధిలో 19, 20 వ వార్డులలో సీసీ రోడ్డు లకు మున్సిపల్ చైర్మన్ మొండితోక లత , కౌన్సిలర్స్ తో కలిసి జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# దశదిన కర్మ కు హాజరైన కాంగ్రెస్ నాయకులు





**నేలకొండపల్లి ఆగస్టు 14 (మనం న్యూస్):** నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాగదాని గంగయ్య దశదిన కార్యక్రమంలో నాచేపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ మక్తాల రామకృష్ణ .గారపాటి లక్ష్మీనారాయణ పాల్గొని వారి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యాతాకుల శ్రీనాధ్. గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చిలకల లింగయ్య. యువజన నాయకులు కాలపంగు బాబు రాయబారపు అశోక్. కర్రి కృష్ణ నెమలి నాగరాజు పాల్గొన్నారు.

# ప్రత్యేక నిధులు వనరులపై యువత శక్తి సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి



**తిరుమలాయపాలెం ఆగస్టు 14 (మనం న్యూస్) :** ప్రత్యేక నిధులు వనరులపై యువత శక్తి సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని నేలమర్రి నాగేందర్ తెలిపారు. సోమవారం కాసా జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జననిర్మాణ ఐక్యవేదిక మండల కమిటీ సమక్షంలో బచ్చోడు గ్రామంలో స్థానిక వనరులు మరియు ప్రత్యేక నిధిపై ప్రజాసంఘాల నాయకులకు శక్తి ని సామర్థ్యాన్ని పెంపొందించుకొ వాళ్లని నేలమరి నాగేందర్ అన్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాల నాయకులు నేల మరి నాగేందర్ మరియు మట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామస్థాయి మండల స్థాయి నాయకులు గ్రామాలలో ఉన్న వివిధ సమస్యలపై మరియు ఆర్థిక వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు అన్నారు అదేవిధంగా స్థానిక వనరులు అనగా సభ్యత్వ రుసుము ప్రవేశ రుసుము మరియు దాతల సహాయం స్థానిక వనరులు లాంటివి సమకూర్చుకోవాలని మాట్లాడారు .జననిర్మాణ ఐక్యవేదిక మండల అధ్యక్షుడు గుజ్జ నరసయ్య గారు మాట్లాడుతూ సమైక్య విధివిధానాలు కార్యక్రమాలు గురించి తెలిపినారు స్థానిక వనరులు సమకూర్చుకొని సామర్థ్యాన్ని పెంపొందించుకోట గూర్చి తెలిపినారు ఈ సమావేశంలో మండల నాయకులు బి వీరన్న ఎంకన్న .నారాయణ .రాంబాబు .బాలరాజు. నాగరాజు . వినోద నాగేశ్వరి రేణుక మరియు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జీకే ఓసి ఎకో పార్క్‌ను సందర్శించిన ఎంఒఇఎఫ్‌సిసి డైరెక్టర్ తరుణ్



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 14 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం ఏరియా లోని పివికే.5ఇంక్లైన్, వీకే.7ఇంక్లైన్, జీకే ఓ సి మరియు ఎకో పార్క్ ను వికె కోల్ మైన్ సర్టిఫికెట్ కాంప్లేయన్స్ రిపోర్ట్ ను ఇవ్వడంలో భాగంగా మరియు రెమిడీయేషన్ ప్లాన్ అండ్ నేచురల్ కమ్యూనిటీ రిసోర్స్ అగ్మెంటేషన్ ప్లాన్ ( ఆర్ పి ఎన్ సి ఆర్ పి) లో భాగంగా తరుణ్ కత్తుల డైరెక్టర్ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సర్టిఫికెట్ కాంప్లెయన్స్ రిపోర్ట్ ను సంబంధిత అధికారులతో చర్చించి తీసుకున్నారు. ఆర్.పి.ఎన్.సి.ఆర్.పి పనులను పరిశీలించి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, ఎన్విరాన్మెంట్ జిఎం జి వి ఎల్ గణపతి పివికే.5ఇంక్లైన్ ఏజెంట్ బి రవీందర్, జీకేఓసి పి ఓ రమేష్, పివికే.5ఇంక్లైన్ మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, వీకే.7ఇంక్లైన్ మేనేజర్ జె.శంకర్, ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, మధుకర్ ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ జీకే ఓ సి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇల్లందు సింగరేణి ఏరియాలో పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ పర్యటన



**ఇల్లందు, ఆగస్టు 14 (మనం న్యూస్):** ఇల్లందు ఏరియా సోమవారం పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ హైదరాబాదు కార్యాలయ డైరెక్టర్ కత్తుల తరుణ్ పర్యటించారు. ఇల్లందు ఏరియాలో నూతన జే కే ఉపరితల గని పర్యావరణ అనుమతుల రావాల్సి ఉందని ఈ పర్యటన అందులో భాగమని ఏరియా జి.యం జాన్ ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కత్తుల తరుణ్ ఇల్లందు వై.సి.ఓ.ఏ క్లబ్ నందు ఏరియా అధికారులతో సమీక్ష సమావేశాన్నినిర్వహించారు. తదుపరి వారు నూతన జేకే ఉపరితలగనికిసంబంధించినటువంటి రేమిడేషన్ పనులు సిసి రోడ్స్, కమ్యూనిటీ హాల్, పాఠశాల భవనం, రైతు గోదాం, పార్క్, ఓపెన్ జిమ్ తదితర పనులను పరిశీలించారు. తరువాత వారు సి.హెచ్.పి బస్తి లోని పార్కు వద్ద ఒక మొక్కను నాటారు. తదనంతరం సోలార్ పవర్ ప్లాంట్ ను, జెకె ఉపరితల గనిని వ్యూ పాయింట్ నుండి గని లోని పని స్థలాలను సందర్శించి, అక్కడినుండి జెకె ఉపరితల గని డంప్ యార్డ్ పై సింగరేణి సంస్థ ఏర్పాటుచేసిన ప్లాంటేషన్ ను పరిశీలించారు. తదుపరి వారు మూసివేయబడిన 21 ఇంక్లైన్ మైన్ ను పరిశీలించి పర్యావరణానికి సంబంధించిన అనుమతులపై సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, జనరల్ మేనేజర్ ఎన్విరాన్మెంట్ జె.వి.యల్ గణపతి, ఎస్ ఓ టు జిఎం మల్లారపు మల్లయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం(వర్క్ షాప్) విజయ శేఖర్ బాబు, డిజియం(సర్వే) బాలాజీ నాయుడు, ఏరియా పర్యావరణ అధికారి ధనుంజయ రెడ్డి, ఇతర కార్పొరేట్ ఏరియా అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం



**ఇల్లందు, ఆగస్టు 14 (మనం న్యూస్):** ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి మండల పరిషత్ నుంచి 3 లక్షల 50 వేల రూపాయలు తో సీసీ రోడ్లు జడ్పీ చైర్మన్ నిధుల నుండి 5 లక్షల రూపాయల తో సైడ్ డ్రైనేజ్ వైఎస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. లక్ష 75 వేల రూపాయలు తో బాలాజీ నగర్ మూడవ వార్డు నందు సిసి రోడ్ లక్ష 75 ఐదు వేల రూపాయలతో సంజయ్ నగర్ సమ్మక్క సారక్క గద్దెల వద్ద 10,11 వార్డ్ లో సిసి రోడ్ ఐదు లక్షల రూపాయల తో సైడ్ డ్రైనేజ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాయాం స్వాతి ఉపసర్పంచ్ యాకుబ్ బి వార్డ్ మెంబర్స్ భూక్య కోటి పల్లాల రంజిత్ ఉకే అనసూయమ్మ ఇల్లందు మండలం కోఆప్షన్ సభ్యులు ఘాజి బాలాజీ నగర్ కో ఆప్షన్ సభ్యులు నిమ్మల రాములు గ్రామ అధ్యక్షులు కుక్కముడు మహేష్ సోషల్ మీడియా యూత్ అధ్యక్షులు నారపాక యాకయ్య గ్రామ పెద్దలు ఆడప మల్లేష్ రాములు పల్నాటి రవి షేక్ యాకుబ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు...

# గృహలక్ష్మీ లబ్ధిదారులను గుర్తించాలి..

### మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి



**ఇల్లందు, ఆగస్టు 14 (మనం న్యూస్):** ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఇల్లందు మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి, తహశీల్దార్ రవికుమార్, ఇల్లందు ఎంపీడీవో లు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ దోమలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గృహలక్ష్మీ మార్గదర్శకాలను వార్డ్ ఆఫీసర్లకి వివరించారు. నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించి లబ్ధిదారులు ఎంపిక చేయాలని తెలిపారు. ఇల్లందు తహసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ గృహలక్ష్మి లబ్ధిదారులకు కుల ధ్రువీకరణ పత్రం ఖాళీ స్థలం సంబంధించిన రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ తప్పనిసరిగా ఉండాలని మీ ఇంటికి సర్వే కి వచ్చిన వార్డ్ ఆఫీసర్లకు చూపెట్టాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రం లేనిచో వెంటనే అప్లై చేసి మా వద్దకు పట్టుకొస్తే ఒక్కరోజులో ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ కమిషనర్ కుమార్ స్వామి, ఎంపీడీవో , డి ఈ నవీన్, వార్డ్ ఆఫీసర్లు వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు....



## రామవరం మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 14 (మనంప్రతినిధి):** వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. సోమవారం రాత్రి రామవరంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. విధులు నిర్వహించే సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశీలించిన కలెక్టర్ అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి వాతావరణం ఆహ్లాదకరంగా ఉంచాలని చెప్పారు. విధులు నిర్వహించే సిబ్బంది డ్యూటీ చార్టులు ప్రదర్శింప చేయాలని చెప్పారు.

## రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలి

### ఎమ్మెల్యే పొదెం వీరయ్య కి వినతి

**భద్రాచలం, ఆగస్టు 14( మనం న్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హెల్త్ కమిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని ఎటువంటి రాత పరీక్షలు నిర్వహించకుండా గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంల అనుభవం ప్రకారం రెగ్యులర్ చేయాలని భద్రాచలం స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య కి తెలంగాణ రాష్ట్ర రెండోవ ఏఎన్ఎం యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు వేల్పుల మల్లికార్జున్, బల్ల సాయికుమార్, నోముల రామిరెడ్డి, రెండవలు ఏఎన్ఎంలు సారిక.బాలనాగమ్మ. రాజమ్మ వీరభద్రమ్మ శ్యామల అనిత సుజాత తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు






## ప్రమాదాల నియంత్రణకు మార్గమధ్యలో చెట్ల నరికివేత

**బూర్గంపహాడ్, ఆగష్టు 14 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలో సారపాక గ్రామం లో ప్రధాన రహదారి పై ప్రమాదాలు జరుగు ప్రదేశాల్లో బూర్గంపహాడ్ ఎస్ఐలు రాజ్ కుమార్, నాగబిక్షం ప్రమాదల నియంత్రణకు ముందస్తుగా బారికేట్లను ఏర్పాటు చేశారు. ఏపుగా పెరిగిన చెట్లను నరికించారు. ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం ప్రదేశాన్ని పరిశీలించారు. ఆ ప్రదేశాల్లో మార్గ మధ్యలో ఉన్న చెట్లను నరికించి బారికేట్లను ఏర్పాటు చేశారు. వాహన దారులు రోడ్డు క్రాస్ చేసేటప్పుడు ముందు వెనుక సరి చూసుకుని వెళ్లాలని ఎస్ఐ లు ప్రజలకు అవగాహన చేశారు .



## రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

**దమ్మపేట, ఆగష్టు 14(మనం న్యూస్) :** నరేంద్ర మోడీ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సంయుక్తా కిసాన్ మోర్చే (ఎస్ కె ఎం) నాయకులు అవర్లపూడి రాము, యార్లగడ్డ భాస్కరరావు ,దొడ్డ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీన ఎస్ కె ఎం జండాలను గ్రామ మండల కేంద్రాలలో ఎగురువేయాలని పిలుపునిచ్చారు. .సెప్టెంబర్-1 న జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సును ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 24వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ కాలం నుండి సాధించుకున్న కార్మిక హక్కులను 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్మికులకు తీరని ద్రోహం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్కే దస్తగిరి మారంపూడి శ్రీనివాసరావు తంగేళ్ల ముడీ శివ కృష్ణ ,సుంకుపాక ధర్మం, కొప్పుల శ్రీను ,కొలికి పోగు శ్రీనివాసరావు,తదితురులు పాల్గొన్నారు

# గ్వార్ బాయ్ ట్రైబుల్ సేవా సంఘం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



**బూర్గంపహాడ్, ఆగస్టు 14 (మనం న్యూస్)ః** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారాపాక గ్రామ పంచాయతీ లో గల గాంధీ నగర్ కాలనీ లో సీజనల్ వ్యాధులు ఉన్నందున ఆయుర్వేద మాన్సూన్ ఉచిత ఆయుర్వేద యునాని (ఇంటిగ్రేటెడ్) వైద్య శిబిరాల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ రాకేష్ ప్రభుత్వ యునాని వైద్యశాల వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ గ్వార్ బాయ్ ట్రైబుల్ సేవా సంఘం అధ్యక్షులు భూక్య చిరంజీవి యూత్ అధ్యక్షులు భూక్య కృష్ణ, భూక్య సురేష్, జి సమీర్, బి నవీన్, శ్రీకాంత్, శ్రీను సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు.దాదాపుగా 300 మంది కి వైద్య శిబిరంలో కీళ్ల నొప్పులు, దగ్గు, ఆయాసం, బిపి, షుగర్, అజీర్ణము, జ్వరం స్త్రీలకు సంబంధించిన రోగాలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు సరఫరా చేశారు. వైద్య శిబిరంలో జి వీరయ్య ఫార్మసిస్ట్, విజయ్ కుమార్, మాజీ ఎంపిటిసి వెంకటరమణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెండు రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

**బూర్గంపహాడ్, ఆగష్టు 14 (మనం న్యూస్)ః** పినపాక నియోజకవర్గ పరిధిలోని రథంగుట్ట డబ్ల్యూటిపి ప్లాంట్ మెయిన్ పైప్ లైన్, ప్లాంట్ మైంటెనెన్సు అండ్ మరమ్మతులు ఉన్నందున 16, 17 తేదీల్లో రెండు రోజుల పాటు మిషన్ భగీరథ నీటిని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సరఫరా నిలిపివేస్తున్నట్లు డివిజన్ అధికారులు తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

# బూర్గంపహాడ్ తహసీల్దార్‌గా రాజారావు



**బూర్గంపహాడ్, ఆగష్టు 14 (మనం న్యూస్)ః** బూర్గంపహాడ్ మండల నూతన తహసీల్దార్ రాజారావు పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. పినపాక మండలంలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహిచి పదోన్నతి పై బూర్గంపహాడ్ తహసిలార్‌గా రానున్నారు.

# విద్యార్థులకు రాజకీయాలపై అవగాహన



**భద్రాచలం, ఆగస్టు 14( మనం న్యూస్) ః** భద్రాచలం చర్ల రోడ్డు నందు గల శ్రీ చైతన్య పాఠశాలలో మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ విభాగాలకు సంబంధించిన, నాయకులను ఎన్నుకోన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ మధు మాట్లాడుతూ, విద్యార్థులకు సమాజంలో రాజకీయాల పట్ల అవగాహన కల్పించడం తో పాటు, పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాలలో విద్యార్థులు ముఖ్య పాత్రను నిర్వహించే విధంగా వారి వారి బాధ్యతలను తెలియ జేయడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య,ఏ.జియం చేతన్ ,ఆర్ ఐ జయప్రకాష్,కో ఆర్డినేటర్ వెంకట్,హై స్కూల్ డీన్ వెంకటకృష్ణ, సి బ్యాచ్ ఇంచార్జ్ కృష్ణ ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకుంటాం

## పవన్ కళ్యాణ్ సేవా సమితి



**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 14(మనం న్యూస్)ః** అశ్వారావుపేట మండలం దెబ్బతోగు గ్రామానికి చెందిన పాయం మనోజ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ కుటుంబ సభ్యులకు అశ్వారావుపేట జనసేన పార్టీ తరఫున నియోజకవర్గం ఇంచార్జ్ డేగల రామచంద్రరావు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మల్లం రామకృష్ణ, అడ్డూరి అనిల్, బద్దిరెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేజ్ బోర్డు ఏరియర్స్ చెల్లింపులో జాప్యమెందుకు

**– 23నెలల కార్మికుల కష్టార్జితాన్ని ఖజానాలో దాచుకుంటారా..?**

**– వర్కర్స్ యూనియన్ నేతలు జి.వీరస్వామి, వంగా వెంకట్**

**– గనులు, ఉపరితల విభాగాల కార్యాలయాల ఎదుట నిరసన**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 14 (మనం ప్రతినిధి) ః** సింగరేణి కార్మికులకు చెల్లించాల్సిన 11వ వేజ్ బోర్డు ఎరియర్స్ డబ్బులు చెల్లించడంలో జాప్యమెందుకని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం ఏరియా కార్యదర్శి జి.వీరస్వామి, కార్పోరేట్ ఏరియా కార్యదర్శి వంగా వెంకట్ ప్రశ్నించారు. యూనియన్ కేంద్ర కమిటి పిలుపులో భాగంగా కొత్తగూడెం ఏరియా, కార్పోరేట్ పరిధిలోని గనులు, ఉపరితల విభాగాల కార్యాలయాల ఎదుట విధుల ప్రారంభ సమయంలో నిరసన తెలిపిన అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు 23నెలలకు సంబందించి వేతనాలు, అలవెన్సులకు సంబందించి 11వ వేజో బోర్డులు పెరిగిన బకాయిలు చెల్లించాల్సి ఉందని, రెండేండ్లు కావస్తున్నా యాజమాన్యం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని ప్రశ్నించారు. కార్మికుల కష్టార్జితాన్ని చెల్లించకుండా ఖజానాలో దాచుకొని నష్టం చేస్తున్నారని ఆరోపించారు. ఎరియర్స్ డబ్బులు యాజమాన్యం అదనంగా చెల్లించేటివి కావని అవి కార్మికు కష్టార్జితమేనన్నారు. కార్మికుల రావాల్సిన డబ్బులు చెల్లించాలని ఆందోళనలు చేయాల్సిన దుస్థితి ఏర్పడటం బాధాకరమన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వి. మల్లికార్జున్రావు, అన్నెం లక్ష్మి నారాయణ, ఎం.ర్సయ్య, కొదురుపాక రాజేంద్ర ప్రసాద్ ఎస్. వి. రమణ, ఎస్. నాగేశ్వర్రావు, ఎస్ కె.హుమాయున్, టి.శేషగిరిరావు, బండారి మల్లయ్య, గుమ్మడి వీరయ్య, బి. తిరుపతి, జె.గట్టయ్య, గోపికృష్ణ, కె.రాజేశ్వర్రావు, పి. చంద్రయ్య, మధుకృష్ణ, టి.నాగయ్య, పి.సుబ్బారావు, గొంతు శ్రీనివాస్, డి.శ్రీనివాస్, నిర్మల, రంజీత్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి పై దాడి కేసులో జైలు శిక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 14 (మనం ప్రతినిధి)ః** ప్రభుత్వ ఉద్యోగి పై దాడి చేసిన వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జి.భానుమతి సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న (కూలిలైన్ నివాసి)పోలే వీరస్వామి వాచ్మెన్ డ్యూటీలో ఉండగా 2017 ఫిబ్రవరి 23న 108 సిబ్బంది ఒక వ్యక్తిని తీసుకొని వచ్చి ఎమర్జెన్సీ హాస్పిటల్ రూమ్ లో పడుకోబెట్టగా అతనికి ఎడమ చేతిని మోచేతి కింద బలమైన దెబ్బలు తగలడం వలన డ్యూటీలో ఉన్న స్టాఫ్ నర్స్ కె .పద్మావతి అతనికి చికిత్స చేసేందుకు ప్రయత్నించగా అసభ్యంగా ప్రవర్తిస్తూ, బండబూతులు తిడుతూ నన్నెందుకు తీసుకొని వచ్చారని ఆమెపై దాడికి ప్రయత్నించాడు. అక్కడే ఉన్న వాచ్మన్ వీరస్వామి అడ్డుకొని ఆపగా, తనని కూడా బండ బూతులు తిడుతూ, చంపుతానని బెదిరిస్తూ నెట్టి వేయగా కిందపడగా ఎడమ భుజం ఎముక విరిగినదని, అతనిపేరు తెలుసుకొనగా లక్ష్మీదేవిపల్లి మండల సంజయ్ నగర్ వాస్తవ్యుడైన బుర్ర విజయ యని అతనిపై కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ కే.అంజయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశాడు. కోర్టులో ఏడుగురు సాక్షులను విచారించారు. వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి బుర్ర విజయ్ ని దోషిగా భావిస్తూ భారత శిక్షాస్మృతి సెక్షన్ 294 బి ప్రకారం ఒక నెల సాధారణ శిక్ష 2 వందల రూపాయల జరిమానా, 333 ప్రకారం ఒక సంవత్సరం జైలు శిక్ష వెయ్యి రూపాయల జరిమానా, 506 ప్రకారము ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్ వీరబాబు కోర్టు డ్యూటీ ఆఫీసర్ బి.రవిలు సహకరించారు.

# స్థానిక సెయింట్ పాల్స్ లో ఘనంగా ఆర్ట్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్



**భద్రాచలం, ఆగస్టు 14 (మనం న్యూస్ ) ః** స్థానిక సెయింట్ పాల్స్ పాఠశాల ఆవరణలో ఆర్ట్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్ ని భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి ఎస్. సమ్మయ్య సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 150 పైగా ప్రదర్శించబడిన విద్యా వైజ్ఞానిక అంశాలను పరిశీలించి, పాఠశాలకు ఉన్న జాతీయస్థాయి గత అనుభవాలను ప్రస్తావించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యను ప్రోత్సహిస్తున్న కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ పాఠశాల హెచ్ఎం డాక్టర్ కే అబ్రహ, డాక్టర్ కే రాధ మంజరిని అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను, ఈ ఎగ్జిబిషన్లో భాగస్వామ్యాలు అయిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. ఈ ఆర్ట్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్ కు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు అయిన జే పద్మ , శ్రీ చుక్కా శ్రీనివాస్, జయ బాబు, రిటైర్డ్ ఎంఈఓ రామ్మోహన్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె అబ్రహం, హెచ్ఎం డాక్టర్ కే రాధా మంజరి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి నూతన ఆవిష్కరణలకు నాంది పలికేలా, భవిష్యత్ తరాలకు భావి శాస్త్రవేత్తలను అందించే ప్రయత్నంలో పాలుపంచుకున్న విద్యార్థులను అభినందిస్తూ ఆశీర్వదించారు. చివరగా విద్యార్థుల భాగస్వామ్యానికి మార్గాన్ని చూపిన ఉపాధ్యాయులను సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# రైతుల కుటుంబాలకు చెక్కులు అందజేత

**బూర్గంపహాడ్, ఆగష్టు 14 (మనం న్యూస్)ః** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు అకాలముగా మరణించిన రైతులకు జనరల్ ఇన్సూరెన్స్ కింద 50వేల రూపాయల చెక్కులు మంజూరు అయ్యాయి. సంఘ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు చేతులమీదుగా మరణించిన రైతుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. మరణించిన రైతుల వివరములు నడిపింటి నరసయ్య సోంపల్లి గ్రామము,ఎడవ బుచ్చమ్మ ఉప్పుసాక గ్రామము,యారం సత్యమారెడ్డి లక్ష్మీపురం గ్రామం. ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో బత్తిన ప్రసాద్ సంఘ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

# అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెప్తాం

## మండల అధ్యక్షుడిని విమర్శించి, దాడి చేస్తా అనడాన్ని ఖండించిన కాంగ్రెస్ నాయకులు



**మణుగూరు, ఆగస్టు 14 (మనం న్యూస్) :** మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బీసీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ అధ్యక్షతన నియోజకవర్గ యువజన సమావేశం లో కోర్స ఆనంద్, నితిన్ లు మాట్లాడుతూ పార్టీ లో క్రమశిక్షణ తో పనిచేస్తున్న మణుగూరు అధ్యక్షులు పై యువజన నాయకుడును అని చెప్పుకొంటూ తప్పుడు ఆరోపణలు చేస్తూ దుర్భాషాలాడటం దారుణ మని పేర్కొన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ సొంత డబ్బులు ఖర్చు పెట్టీ కష్టపడే వారిపై దాడి చేస్తాం అనడం సరైంది కాదని, యువజన కాంగ్రెస్ మీ సొత్తు కాదని హితవు పలికారు. కోవర్ట్ రాజకీయాలు చేసేవాడే అయితే నిన్ను బి ఆర్ ఎస్ నాయకులు ఇంటి కొచ్చి కొడితే నీకు మద్దతుగా నిలిచి వాళ్లపై కేసు నమోదు చేపించ లేదా అని గుర్తు చేశారు. అధికారికంగా ప్రకటనలేకుండా సోషల్ మీడియా లో పెట్టొదు అని చెప్పడం తప్పా?దాంట్లో ఎవరి పేరు పెట్టలేదు, మీరు కావాలని విమర్శించే ముందు మీ స్థాయి తెలుసుకోండి సూచించారు. నోరు అదుపులో పెట్టుకోక పోతే తగిన సమాధానం చెప్తామన్నారు. ఈ కార్యక్రమం లో యువజన టౌన్ నాయకులు, బోనగిరి శివ మండల నాయకులు కన్నెబోయినా లాలు, ముక్కెర మధు, గుండాల శివ, నాగరాజు, తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**భద్రాచలం, ఆగస్టు 14 (మనం న్యూస్ ) :** భద్రాచలం శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎంఎల్ఏ పొదెం వీరయ్య సోమవారం పంపిణీ చేశారు. భద్రాచలం నియోజకవర్గం భద్రాచలం పట్టణానికి సంబంధించి 52 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 1,00,116 /- (ఒక లక్ష నూట పదహారు ) రూపాయలు విలువగల 52 చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలుసు నాగ సతీష్, భద్రాచలం తాసిల్దార్ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ, కుల వృత్తులకు చెక్కుల పంపిణీ



**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 14 (మనం న్యూస్ ) :** అశ్వారావుపేట లో ఖమ్మం రోడ్ లో ఉన్న రైతు భవనంలో బిసి కుల, చేతి వృత్తిదార్లుకు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు లక్ష రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి సంక్షేమ పథకాలు ఎన్నో మరెన్నో తీసుకువచ్చేలా తోడ్పడుతానని మెచ్చా అన్నారు. అలాగే కెసిఆర్ అధికారంలో ఉన్నంతకాలం ఇటువంటి సంక్షేమ పథకాలకు కొలువు ఉండదు అని తెలిపారు. అశ్వారావుపేట లో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేస్తానని అలాగే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు జల్లిపల్లి శ్రీరామమూర్తి. మండల బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ బండి పుల్లారావు. అశ్వారావుపేట మండల అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ. వార్డ్ మెంబర్లు బి ఆర్ ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మండలంలో ముమ్మరంగా గాలికుంటు టీకాలు



**దమ్మపేట, ఆగష్టు 14(మనం న్యూస్):** దమ్మపేట మండలంలో ముమ్మరంగా పశువులకు గాలికుంటు టీకాలు ముమ్మరంగా కొన సాగు తున్నాయి. సోమవారం రోజు మండలం లోని లింగాలపల్లి గొర్రె గుట్ట జార గుంపు కొమరం ముత్యాల గుంపు సుధా పల్లి గ్రామాల్లో గాలికుంటు టీకాల వేయడం జరిగింది వీటితో పాటుగా తెల్ల పశువులకు లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాలువేయడం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు మాట్లాడుతూ. ఈ కార్యక్రమం ఈనెల 30 వరకు కొనసాగుతుంది కావున మిగతా గ్రామా రైతులు కూడా వినియోగించుకోవాలని సూచించడం అయినది ఇప్పటివరకు 6,800 పశువులకు గాలి కుంటు టీకాలు వేయడం జరిగిందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పశువుల యజమానులు పాల్గొన్నారు

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తహశీల్దార్ల బదిలీలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 14 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలువురు తహసీల్దారులను బదిలీ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సుజాతనగర్ తాహసిల్దార్ గా పనిచేస్తున్న రమాదేవిని అశ్వాపురం తహసీల్దార్ గా, కరకగూడెం తాహసిల్దార్ తిరుమల చారిని కలెక్టరేట్లో డిప్యూటీ సూపర్డెంట్ గా, కలెక్టరేట్లో ఈ సూపరిండెంట్ గా పనిచేస్తున్న రాఘవరెడ్డిని మణుగూరు తాసిల్దారుగా, చుంచుపల్లి తహసిల్దార్ గా పనిచేస్తున్న సిహెచ్ నాగరాజును పాల్వంచ తహసిల్దారుగా, దుమ్ముగూడెం తహసిల్దారుగా పనిచేస్తున్న శిరీషను సుజాతనగర్ తహసిల్దార్ గా, భద్రాచలం తహసిల్దార్ గా పనిచేస్తున్న వి కృష్ణ ప్రసాద్ ను అశ్వరావుపేట తహసీల్దారుగా, మణుగూరు తహసిల్దార్ గా పనిచేస్తున్న టి శ్రీనివాసును భద్రాచలం తాహసిల్దారుగా, భద్రాచలం ఎలక్టోరియల్ నాయక్ తాసిల్దార్ గా పనిచేస్తున్న ఎస్ శ్రీనివాస్ యాదవ్ ను భద్రాచలం ఆర్డీవో కార్యాలయ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా, మణుగూరు ఎలక్షన్స్ న్యాయం తాసిల్దారుగా పనిచేస్తున్న కే నాగరాజును కొత్తగూడెం కలెక్టరేట్ ఈ సూపరిండెంట్ గా బదిలీ అయ్యారు. మల్టీ జోన్ 1 రూల్స్ ప్రకారం నాయక్ తాసిల్దారులుగా పనిచేస్తున్న ముగ్గురికి స్థాన చలనం కలిగింది. ఖమ్మం నుండి ఎస్ శ్వేత చుంచుపల్లి తహసిల్దార్ గా, భద్రాద్రి కొత్తగూడెం నుండి కే రాజారావు బూర్గంపాడు తాసిల్దార్ గా, ఖమ్మం నుండి కృష్ణ పానెం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా బదిలీ అయ్యారు. అదేవిధంగా కరీంనగర్ నుండి పి చంద్రశేఖర్ కరకగూడెం తహసీల్దారుగా, కరీంనగర్ నుండి కే రవికుమార్ దుమ్ముగూడెం తహసీల్దారుగా బదిలీ అయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొద్ది కాలం కిందటే తహసిల్దార్ల బదిలీలు జరిగాయి. రానున్న ఎన్నికల నేపథ్యంలో స్వల్ప కాల వ్యవధిలోనే తిరిగి తహసీల్దార్ల బదిలీలు జరగటం గమనార్హం.

# బిజెపి విష ప్రచారాలను తిప్పి కొట్టాలి

## సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి



**నేలకొండపల్లి, ఆగష్టు 14(మనం న్యూస్) :** సోషల్ మీడియా వేదికగా చేసుకొని సైదాంతిక రాజకీయ యుద్ధం చేయాలని సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ళ సత్యనారాయణ భవనంలో సోషల్ మీడియా బాధ్యులు మందడపు మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి, దాని అనుబంధ ఆర్ఎస్ఎస్ ప్రజల మధ్య మతం పేరుతో, కులం పేరుతో విష ప్రచారం చేస్తూ ఘర్షణలను ప్రేరేపిస్తుందని మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా బిజెపి తప్పుడు ప్రచారాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి తిప్పి కొట్టాలన్నారు. సమాజంలో ప్రజా జీవితాలను, రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న సోషల్ మీడియా ద్వారా యువత ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వెలికి తీసి అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమాజంలో ఎప్పుడు ఎక్కడ ఏమి జరిగినా క్షణాల్లోనే సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేరుతుందన్నారు. తద్వారా ప్రతి ఒక్కరి జీవితంలో సోషల్ మీడియా అనేది అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రసార సాధనంగా ప్రజా జీవితాలను ప్రభావితం చేస్తుందన్నారు. అనంతరం సోషల్ మీడియా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా గుడిపల్లి నవీన్, కో కన్వీనర్ గా మందడపు మురళీకృష్ణ తో పాటు 20 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ వై విక్రం, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నవీన్ రెడ్డి, కార్తీక్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కేవీ రామిరెడ్డి, సోషల్ మీడియా బాధ్యులు మారుతి కొండలరావు, ఇంటూరి అశోక్, డేగల వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, బొడ్డు మధు, కే కోటేశ్వరి, కూచిపూడి శ్రీదేవి, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనపై బీజేపీ బాధ్యతారాహిత్యం

## బాధితులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తాం

## ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి



**నేలకొండపల్లి, ఆగష్టు 14(మనం న్యూస్) :** మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన దాడి, హింసకాండపై అక్కడి బిజెపి ప్రభుత్వం, దేశ ప్రధాని మోడీ నేటికీ బాధ్యతారాహితంగా వ్యవహరించడం దారుణమని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో మణుపూర్ ఘటనపై మహిళలతో చర్చా వేదిక నిర్వహించారు. మహిళలపై లైంగిక దాడికి పాల్పడడమే కాక వారిని వివస్త్రలను చేసి వీధుల వెంట తిప్పడం అత్యంత హేయమైన, అనాగరిక చర్య అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి సాధించిన నేటి సమాజంలో, ప్రజాస్వామ్య దేశంలో పాలకులు అనాగరిక చర్యలకు పాల్పడడం ప్రభుత్వ అజ్ఞానానికి, అహంకారానికి అద్దం పడుతుందన్నారు. జాతుల మధ్య కులం పేరుతో మతం పేరుతో ఘర్షనులను ప్రేరేపిస్తూ ప్రజా జీవితాలను విచ్ఛిన్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అనేక దారుణాలు జరుగుతున్న అక్కడి బిజెపి ప్రభుత్వం ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ ఇటువంటి ఘటనలు జరగడం నిత్యం సర్వసాధారణమే అంటూ తేలికగా కొట్టిపడేయడం ప్రభుత్వ అసమర్థ పాలనకు అద్దం పడుతుందన్నారు. ఘటన జరిగిన 79 రోజుల తర్వాత సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకున్న తర్వాత భరతజాతి సిగ్గుపడే విషయంగా ప్రధాని మోడీ మాట్లాడటం అతని బాధ్యత రాహిత్యాన్ని తెలియజేస్తుందన్నారు. సిగ్గుపడాల్సింది భరతజాతి కాదని ప్రధాని మోడీనే సిగ్గుపడాలన్నారు. మణిపూర్ లో భరతమాతను హత్య చేశారని మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీని లోక్ సభ నుండి బహిష్కరించడం వారి నియంతృత్వ పోకడలకు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో జరుగుతున్న హింస అల్లర్లపై అక్కడి బిజెపి ప్రభుత్వంతో పాటు ప్రధాని మోడీ స్పందించాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని లేనియెడల ఐద్వా ఆధ్వర్యంలో మహిళలతోపాటు అన్ని వర్గాల ప్రజానీకాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఘటనపై నేలకొండపల్లి మండలంలో పెద్ద ఎత్తున మహిళా సంఘాలతో ర్యాలీ నిర్వహించునున్నట్లు తెలిపారు. ఈ చర్చా వేదికలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ, అధ్యక్షురాలు బండి పద్మ, నాయకులు పయ్యావుల ప్రభావతి, మండల కార్యదర్శి బెల్లం లక్ష్మి, మున్నంగి లక్ష్మి, కే కోటేశ్వరి, కూచిపూడి శ్రీదేవి, సిరికొండ వెంకట్రావమ్మ స్వచ్ఛంద సంస్థ సేవా మహిళా సంఘం బాధ్యులు ప్రభావతి, జయలలిత తదితరులు పాల్గొన్నారు.

## 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు

**తొర్రూర్, ఆగస్టు 14 (మనం న్యూస్):** తొర్రూర్ గౌడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఈ నెల 18 న తోరూర్ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం దగ్గర మహా అన్నదాన



కార్యక్రమం జయప్రదం చేయాలని టియుడబ్ల్యూజె(ఐజెయు) జాతీయ కౌన్సిల్ మెంబర్ దూలం శ్రీనివాస్ గౌడ్ కోరారు. తొర్రూర్ డివిజన్ వ్యాప్తంగా ఉన్న గౌడ పరపతి సంఘాలు, కల్లుగీత కార్మిక సంఘాలు, గౌడ కుల బాంధవులు, గౌడ యువజన సంఘాలు. ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గౌడ జర్నలిస్టుల సమావేశంలో టియూడబ్ల్యూజె(ఐజెయు) ఎలక్ట్రానిక్ మీడియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్, మెరుగు రమేష్ గౌడ్, కొయ్యడ సాంబశివ గౌడ్, పంజాల చిన్న పెద్ద శ్రీకాంత్ గౌడ్, గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, బొలగాని రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తా. నాగపురి అశోక్ గౌడ్

**తొర్రూరు, ఆగస్టు14 (మనం న్యూస్):** వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఎలక్ట్రానిక్ మీడియా ఐజేయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్ అన్నారు.



సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు నాగపురి అశోక్ గౌడ్ ను శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు నూతనంగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన సందర్భంగా చిన్న పత్రికలు పెద్ద పత్రికలు అంటూ తారతమ్యం చూపించకుండా జర్నలిస్టులు అంటే అంతా ఒక్కటే అనేలా అందరినీ కలపకపోతు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అశోక్ గౌడ్ కు వర్కింగ్ జర్నలిస్టులు సూచించారు. అనంతరం అశోక్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండవసారి ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకితభావంతో పనిచేస్తూ నిరంతరం కలం కార్మికుల పక్షాన నిలబడుతూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు కొమ్మనబోయిన యాకయ్య, చేను రామకృష్ణ, వేర్పుల మహేష్, దాసు, మధు, సారయ్య, మురళి, మహేందర్, శేఖర్, రమేష్, బిక్షపతి, ఐలయ్య, యాకస్వామి, గణేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలి: జిల్లా వైద్యాధికారి అంబరీష్

**బయ్యారం, ఆగష్టు 14 (మనం న్యూస్):** వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా వైద్య సిబ్బంది తగు చర్యలు చేపట్టాలని డిఎంఅండ్ఎచ్ఓ డాక్టర్ అంబరీష్ ఆదేశించారు. సోమవారం ఆయన స్థానిక ప్రాథమిక హెల్త్ సెంటర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ లోని వివిధ రికార్డ్స్, రిజిస్టర్ లను ఆయన పరిశీలించారు.విధి నిర్వహణ లో సమయపాలన పాటించాలని, అన్నీ పారా మీటర్ల లో ప్రథమ స్థానం లో ఉండాలని ముఖ్యంగా హాస్పిటల్ లో ప్రసవాల సంఖ్య పెంచాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాగర్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డేబోయిన శ్రీనివాస్, సి ఎచ్ ఓ చందు, ఎం పి ఎచ్ ఎస్ శాంత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంకొకరి ఉద్యోగం కోసం నా ఉద్యోగాన్ని వదులుకోను

### చదువకున్నా, చదివినట్టు సర్టిఫికేట్ ఇవ్వాలని ఒత్తిడి
### సర్టిఫికెట్ ఇవ్వకుంటే పాఠశాలలో అడుగు పెట్టనివ్వబోమని బెదిరింపు
### అధికారులు,నాయకుల చేత ఫోన్ కాల్స్
### ఒత్తిడికి గుర్తై, మనోవేదనలో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు



**పెద్దవంగర,ఆగస్టు 14, (మన న్యూస్):** తను చదువకున్నా చదివినట్టు స్టడీ సర్టిఫికెట్ ఇవ్వాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని బెదిరించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, మండలంలోని అవుతాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడిని అదే గ్రామానికి చెందిన ఒక మహిళ వ్యక్తి గత 20 సంవత్సరాల క్రితం ఒకటవ తరగతి చదివింది, రెండవ తరగతిలో 10 రోజులు మాత్రమే పాఠశాలకు వెల్లింది, తర్వాత నుండి పాఠశాలకు వెళ్లలేదు, మానేయడం జరిగింది, అలాంటి వ్యక్తి ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రభుత్వ అధికారులు పెట్టిన నిబంధనలో భాగంగా ఒకటవ తరగతి చదివిన వ్యక్తికి రెండవ తరగతి చదివినట్టు స్టడీ సర్టిఫికెట్ ఇవ్వాలని ప్రధానోపాధ్యాయునిపై ఒత్తిడి చేసింది, దానికి ఉపాధ్యాయుడు ఇవ్వలేమని చెప్పాడు, మరల మరసటి రోజు పది మందితో పాఠశాలకు వెళ్లి ఇంకా ఎక్కువ ఒత్తిడి తేవడం జరిగింది, అయినా ప్రధానోపాధ్యాయుడు వినకుండా, తన పై అధికారులకు రిజిస్టర్ తీసుకువెళ్లి ఫిర్యాదు చేశారు, అయినా సరే మరోసారి 50 మందితో వచ్చి, నువ్వు పాఠశాలలో అడుగు పెట్టాలంటే కచ్చితంగా రెండో తరగతి సర్టిఫికెట్ ఇవ్వాల్సిందేనని, దేవుని కోసం ఉద్యోగం కోసం ఎకరం భూమిని అమ్ముకున్నామని బెదిరించి, దాడి చేసే ప్రయత్నం చేశారు, అయినా ప్రధానోపాధ్యాయుడు ససేమిరా అన్నాడు, అంతటితో ఆగకుండా మరల ఆ వ్యక్తి రాజకీయ నాయకులతో, ప్రభుత్వ పై అధికారుల చేత ఫోన్ కాల్స్ చేయించి, చాలా ఒత్తిడికి గురి చేసి, పాఠశాల రిజిస్టర్ లో ఉన్న పేపర్లను తారుమారు చేసి తప్పుడు సర్టిఫికెట్ ను రాయించుకున్నారని, ఇలాంటి వ్యక్తుల వలన ప్రభుత్వ అధికారులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని నేను మరో మారు పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని, తనలో ఉన్న మనోవేదనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యక్తం చేశారు, అలాంటి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు,

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్

**మహబూబాబాద్, ఆగస్టు 14 (మనం ప్రతినిధి):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ పథకాలను కళ్లకు కట్టినట్టుగా చూపించేందుకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఒక చక్కని అవకాశమన్నారు.ప్రభుత్వ ప్రాధాన్యత చూపించే అవకాశం లభించినందుకు అదృష్టంగా భావించాలని దళిత బంధు పథకాలతో ఉపాధి పొందుతున్న లబ్ధిదారులతో సంబంధిత స్టాల్స్ ఏర్పాటు చేయించాలన్నారు.గిరిజన సంక్షేమం వైద్య ఆరోగ్యం విద్యుత్తు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖలు పశుసంవర్ధక శాఖ మిషన్ భగీరథ మత్స్యశాఖ శకటాలు ఏర్పాటు చేయాలన్నారు.అలాగే ఇంటింటా ఇన్నోవేటర్ ధరణి పోలీసు అటవీ శాఖలు వివిధ సంక్షేమ కార్యక్రమాల కింద చేపట్టిన



పథకాలను శకటాల రూపంలో ప్రదర్శించాలన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు చెల్లింపులకు అధికారుల కృషి చేయాలన్నారు అదేవిధంగా నాలుగవ తరగతి సిబ్బంది యూనిఫామ్ ను కూడా మంజూరు చేయాలన్నారు.జిల్లాలోని అన్ని మండలాల్లో గృహాలక్ష్మి పథకానికి స్వీకరించిన అర్హుల దరఖాస్తుల వెరైఫికేషన్ ప్రక్రియను మొదలు పెట్టాలని తహిసిల్దార్ లకు ఆదేశించారు. రోజు వారి వేరిఫికేషన్ నివేదికలను సాయంత్రం లోగా పంపించాలన్నారు. ప్రతి శాఖ నుండి ఒకరిని బెస్ట్ పెర్ఫార్మన్స్ చేసిన ఎంప్లాయిని ఉత్తమ అవార్డు కొరకు అధికారులు సిఫార్సు చేయాలని అన్నారు.

## స్వీప్ కార్యక్రమాలు ముమ్మరం చేయాలి : జిల్లా కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, ఆగస్టు 14(మనం ప్రతినిధి):** జిల్లాలోని 18 సంవత్సరముల యువతకు ఓటు హక్కు కల్పించేందుకు కళాశాలల వారీగా స్వీప్ కార్యక్రమాలు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఓటర్ల జాబితా పై ఎన్నికల విభాగం అధికారులతో అదనపు కలెక్టర్ తో కలిసి కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో 18 సంవత్సరముల యువత ఓటు హక్కు శాతం తక్కువగా ఉన్నందున స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు.స్వీట్ కార్యక్రమాలను ముమ్మరం చేసేందుకు బ్రాండ్ అంబాసిడర్లుగా గుర్తించిన ప్రతినిధులను ఆయా కళాశాలలల్లో కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఓటు హక్కు ప్రాధాన్యత వివరించాలన్నారు

ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ తో సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు స్వీప్ కార్యక్రమాల ద్వారా కార్యక్రమాలన్నీ విస్తృత పరచడం ద్వారా ఓటు హక్కు శాతం పెరగాలని తద్వారా యువతకు ఓటు హక్కు కల్పించిన వారమవుతామన్నారు.ఈ సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి ఇన్చార్జి సన్యాసయ్య ఎలక్షన్ విభాగం అధికారులు శ్యామ్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**మహబూబాబాద్, ఆగస్టు 14(మనం ప్రతినిధి):** 2023 ఆగస్టు 15వ తేదీన ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శరచంద్ర పవర్ తో కలిసి జిల్లా కలెక్టర్ శశాంక సందర్శించి పరిశీలించారు.పోలీసు గౌరవ వందనం అతిథులకు అవార్డులకు జిల్లా అధికారులకు పాత్రికేయులకు కేటాయింపు చేసిన సీట్లను పరిశీలించారు సంబంధిత అధికారులు బాధ్యత తీసుకొని పనిచేయాలన్నారు. స్టాల్స్ ఏర్పాటు శకటాల ప్రదర్శన



కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అధికారులు ఆయా కార్యక్రమాలను ఎటువంటి అవాంతరాలు లేకుండా అవగాహనతో నిర్వహించాల న్నారు. కలెక్టర్ వెంట ఏ ఎస్ పి చెన్నయ్య జడ్పీ సీఈవో రమాదేవి సిపిఓ సుబ్బారావు డిఆర్డిఏ పిడి సన్యాసయ్య రోడ్లు భవనాలు అధికారి తానేశ్వర్ విద్యుత్ శాఖ అధికారి నరేష్ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి పంచాయతీ అధికారి నర్మద పోలీస్ అధికారులు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి



**పెద్దవంగర, ఆగస్టు 14, (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలోకి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా చేరికలు జరిగాయి, సోమవారం రోజున మండలంలోని కొరిపల్లి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోర్నాల కరుణాకర్ రెడ్డి, జలాలుద్దీన్,వార్డు సభ్యులు ప్రశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరారు, వీరితో పాటు మరికొంతమంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మురళి గౌడ్, కొరిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దురుసోజు సతీష్, అశోక్ రెడ్డి, తదితరులు ఉన్నారు

# డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన పద్మశాలీయులు



**తొర్రూర్, ఏప్రిల్ 14 (మనం న్యూస్):** తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రంలో డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పద్మశాలి ముద్దుబిడ్డ. గుల్లపెల్లి వెంకటేశ్వర్ బాబును తొర్రూర్ మండల పద్మశాలీయులు కలిసి మొక్కను, భరతమాత చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డిఎస్పి ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో. తొర్రూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కస్తూరి పులేందర్, కోశాధికారి బైరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు బూర పరమేష్, మండల యువజన సంఘం అధ్యక్షులు కొండ్లె ఉమేష్ , ప్రధాన కార్యదర్శి పెండెం ప్రేమ్ కుమార్, కోశాధికారి ఎన్నం వెంకట్, ఉపాధ్యక్షులు మార్గం హరి ప్రసాద్, సహాయ కార్యదర్శి కొండ్లె పూర్ణచందర్, మండల పట్టణ సంఘం అధ్యక్షులు రేగొండ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వనంమోహన్, అరిపిరాల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి. దాసరి చంద్రమౌళి, నెల్లికుదురు మండల పోపా అధ్యక్షులు కొప్పు శ్రీనివాస్ మరియు పద్మశాలీయులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ విద్యార్థికి రూ. లక్ష ఆర్థిక సాయం

## అందజేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూర్, ఆగస్టు 14 (మనం న్యూస్):** మండలంలోని మాటేడు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ వార్డ్ మెంబర్ సోషల్ మీడియా గ్రామ శాఖ ఇన్చార్జ్ మహంకాళి అశోక్ కుమారుడు సాయి తేజ ఆదిలాబాద్ జిల్లాలో రిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ చదువుతున్న కారణంగా లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మరియు మంచినీటి సరఫరా విభాగం మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు ఈరోజు పర్వతగిరి లోని తన స్వగృహానికి పిలిపించుకొని అభినందనలు తెలియచేసి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండలం జడ్పిటిసి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, సింగిల్ విండో మాజీ చైర్మన్ నగరగంటి కొమరయ్య, డైరెక్టర్ కల్వకొలను జనార్ధన రాజు, ఎంపీటీసీ నాయిని ప్రవీణ్ రెడ్డి , శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు ఎర్ర సంపత్, వార్డు ఉప్పలయ్య దేవేందర్, గణేష్, మండల నాయకులు రాయి శెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు



**పెద్దవంగర, ఆగస్టు 14 (మనం న్యూస్):** ఈ వానకాలం సీజన్ లో పశువులకు ఎక్కువగా సోకే గాలికుంటు వ్యాధికి నిరోధక టీకాలను పశువైద్యాధికారులు వేశారు, సోమవారం రోజున మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలోని ఉన్న పశు ఆరోగ్య ఉప కేంద్రంలో గేదెలకు, ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ వేశారు, ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఉచితంగా వేసే గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను రైతులందరికి ఉన్నటువంటి పశువులన్నింటికీ వేయించుకోవాలని, ఈ వానకాలం సీజన్ లో వచ్చే ఇలాంటి వ్యాధులను నివారించడానికి రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వి ఏ ఎల్లయ్య, విఎల్ ఓ ప్రభాకర్, ఎల్ఎస్ఏ సుమన్, యాకయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హరిప్రియకే తమ పూర్తి మద్దతు.......

## మద్దివంచ గ్రామస్తుల నిర్ణయం : ఎంఎల్ఏకు ఘన సన్మానం



**గార్ల , ఆగస్టు 14(మనం న్యూస్):** పల్లె నిద్రలో భాగంగా ఎమ్మెల్యే హరిప్రియ ఇచ్చిన మాట ప్రకారం రాంపురం–మద్దివంచ మార్గంలో గల పాకాల హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 15 కోట్ల రూపాయలతో మంజూరు చేసి దశాబ్దాల కాలాలపాటు 7 గ్రామాల ప్రజలు వర్షాకాలంలో ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యను నెరవేర్చిన ఎమ్మెల్యే హరిప్రియకు తమ పూర్తి మద్దతును ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. సోమవారంనాడు స్థానిక పాకాల ఏటి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే హరిప్రియను రాంపురం మద్దివంచ పులిగుట్ట తండా గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ పల్లె నిద్రలో భాగంగా పాదయాత్ర చేసినప్పుడు ప్రజలు గార్ల రాంపురం పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు తనను ప్రశ్నించడంతో పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయించినప్పుడే మీ గ్రామాలలో తిరిగి మళ్ళీ ఓటు అడుగుతానని వాగ్దానం చేసి అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి కెసిఆర్ తో కొట్లాడి మరీ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 15 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందిని రాంపురం మద్దివంచ పులిగుట్ట తండా గ్రామాల ప్రజల దశాబ్దాల చిరకాల కోరిక నెరవేర్చిన తనపై ఇప్పటికైన నమ్మకాన్ని పెట్టుకొని వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా అడగగానే పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జిని మంజూరు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ కు పంచాయతి రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరావుకు రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఎంపి మాలోత్ కవితలకు పాకాల ఏటి వద్ద వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి ఎమ్మెల్యే హరిప్రియ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడు శివాజీ చౌహాన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రాంపురం సర్పంచ్ తారాబాయి, గార్ల ఎంపిటీసి శీలంశెట్టి రమేష్, రైతు బంధు మండల కన్వీనర్ పానుగంటి రాధాకృష్ణ,కోఆప్షన్ సభ్యులు ఖదీర్ బాబా, లింగాల ఉమేష్, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు మోతీలాల్, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపిటీసి లు గ్రామ శాఖల అద్యక్ష కార్యదర్శులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రాంపురం మద్దివంచ పులిగుట్ట తండా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు కేటాయించాలి

## –పీఏసీఎస్ చైర్మన్ హరి ప్రసాద్, బోప్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్



**తొర్రూరు, ఆగస్టు 13 (మనం న్యూస్):** అన్ని రాజకీయ పార్టీలు బ్రాహ్మణులకు ఎమ్మెల్యే, ఎంపి టికెట్లు కేటాయించి సముచిత స్థానం కల్పించాలని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ (బోప్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ లు అన్నారు. డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులో పాలకుర్తి నియోజకవర్గ బ్రాహ్మణ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్, సుధాకర్ లు మాట్లాడుతూ....ఒకప్పుడు రాజకీయాల్లో బ్రాహ్మణులు కీలకంగా ఉండేవారని, ప్రస్తుతం వారిని సలహాలు, సూచనలకే పరిమితం చేస్తున్నారన్నారు. నేటి రాజకీయాల్లో బ్రాహ్మణులకు సముచిత స్థానం దక్కడం లేదన్నారు.బ్రాహ్మణ దామాషా ప్రకారం చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.బ్రాహ్మణులకు గౌరవం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే బ్రాహ్మణ పరిషత్ స్థాపనతో బ్రాహ్మణులకు సముచిత స్థానం లభించిందని, అంతకుముందు ఉన్న ప్రభుత్వాలు బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు.బ్రాహ్మణులులలో అనేక మంది నిరుపేదలు ఉన్నట్లు గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ వారి కుటుంబాలలో వెలుగులు నింపేలా వేలాది మంది అర్చకులకు గౌరవ వేతనం అందిస్తున్నాడని గుర్తు చేశారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్కు ప్రతి ఏటా కోట్లాది నిధులను కేటాయించి నిరుపేద బ్రాహ్మణులకు వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నాడన్నారు.బ్రాహ్మణులకు వేతనాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని తెలిపారు. బ్రాహ్మణ పరిషత్కు రూ. 100 కోట్లు కేటాయించి బ్రాహ్మణుల ఆత్మగౌరవం పెంచారని, హిందూ ధర్మాన్ని రక్షించడానికే 9 ఎకరాలలో రూ. 12 కోట్లతో బ్రాహ్మణ సదన్ను నిర్మించడం శుభపరిణామన్నారు. తొర్రూరు పట్టణంలోని అమ్మాపురం రోడ్డులోని వేణుగోపాల స్వామి ఆలయానికి చెందిన భూములను వారాంతపు సంత, గోశాల నిర్వహణకు వినియోగించుకుంటున్నారని, ఆలయానికి రావలసిన రుసుములు చెల్లించడం లేదని, దీంతో అర్చకులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు.బ్రాహ్మణుల సౌకర్యార్థం తొర్రూరు పట్టణంలో బ్రాహ్మణ భవన్ ఏర్పాటు చేయాలని సమావేశంలో ప్రతినిధులు కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ శర్మ , ప్రతినిధులు తమ్మెర విశ్వేశ్వర రావు, వీరభద్రరావు, గంగు శ్రావణ్ శర్మ, రఘు శర్మ, ఓలేటి వెంకటాచార్యులు, సంపత్ కుమార్ ఆచార్యులు, ఓలేటి లక్ష్మణాచార్యులు, కొల్లావజ్జుల రమేష్, అలహరి శ్యామ్, ఉప్పల సురేష్ బాబు, విజయ్ కుమార్, రాంబాబు, నరసింహమూర్తి , సుదీర్, పండిత్ కె వి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ ఏ యన్ ఎమ్ లను రెగ్యులర్ చెయ్యాలి

## –తహశీల్దార్‌కు సమ్మె నోటీసు అందజేత



**దంతాలపల్లి, ఆగస్టు14(మనం న్యూస్) :** సెకండ్ ఏ ఎన్ ఎమ్ లను రెగ్యులరైజ్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ మండలం లోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో పది మంది సెకండ్ ఏ ఎన్ ఎమ్ లు,దంతాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు,డాక్టర్ చైతన్య కు సమ్మెనోటీసు ఇచ్చారు,ఈ సందర్భంగా సంఘము మండల అధ్యక్షురాలు పి.విజయ మాట్లాడుతూ16 సంత్సరాలుగా వివిధ గ్రామాల్లో విధులు నిర్వహిస్తునామని అన్నారు అయిన ప్రభుత్వం మమ్ములను రెగ్యులర్ చెయ్యడం లేదని వాపోయారు,కరోన కష్టకాలంలో కూడా ప్రాణాలకు తెగించి,కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలు అందించామని అన్నారు ఇకనైనా ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించాలని కోరారు, లేని పక్షంలో ఉద్యమం ఉదృతం చెస్తామని అన్నారు, అంతేకాక దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హేచ్చరించారు ఈ కార్యక్రమంలో పి విజయ,సుభద్ర,ఆరోగ్య, ప్రసన్న కుమారి,ఈశ్వరమ్మ ,నాగలక్ష్మి, కమల,సుమతి,నిర్మల,జమున రాణి తదితరులు పాల్గొన్నారు

# సమసమాజ స్థాపన కోసం ఇందిరమ్మ రాజ్యం రావాలి

## కాంగ్రెస్ ఇల్లందు నియోజక వర్గ నాయకులు జి. రవి



**బయ్యారం, ఆగస్ట్ 14 (మనం న్యూస్) :** తెలంగాణ ప్రజలు బాగుపడి సమ సమాజ స్థాపన జరగాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని కాంగ్రెస్ ఇల్లందు నియోజక వర్గ నాయకులు జి రవి అన్నారు. గడప గడప కు కాంగ్రెస్ అన్న కార్యక్రమంలో భాగంగా మండలం లోని ఉప్పల పాడు, గౌరారం, నర్స తండా పంచాయితీల లో ఆయన సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భగా ఆయన రైతులని ప్రజలని ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేదీ కాంగ్రెస్ పార్టీయే నని, కాంగ్రెస్ అధికారం లోకి రాగానే రైతులకు ఏక కాలంలో రూ 2లక్షల రుణాన్ని మాఫీ చేస్తుందని తెలిపారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రైతులకు రుణ మాఫీ చేయడం తో పాటు, భూమి లేని రైతులకు ఏటా రూ:12వేలు ఆర్థిక సహాయం చేస్తుందని, ధరణి ని రద్దు చేసి పోడు భూముల కు పట్టాల పంపిణీ పంటకంకు గిట్టు బాటు ధర కల్పిస్తుందని, మహిళల పావలా వడ్డీ సదుపాయం, గ్యాస్ సిలిండర్ కేవల రు 500 ల కే అందించడం, నిరుద్యోగుల కు నిరుద్యోగ భృతి రూ 4వేలు, వితంతు మహిళలు, ఒంటరి



మహిళలకు రు 4 వేలు పెన్షన్, తెలంగాణ అమర వీరుల కుటుంబాల లో ఒకరికి ఉద్యోగం తో పాటు రు 25 వేళ గౌరవ పెన్షన్ ఇస్తుందని తెలిపారు. తెలంగాణ సమాజ బాగు కోసం 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేతమల్లు, వీరన్న, ఎస్ కే బాబు, పెద్ద వీరన్న, విద్యాసాగర్, కోడి శ్రీను, మిక్కు, లింగయ్య, లక్ష్మీ నర్సు, బొద నగేష్ సాంబ శివ రావు, కోటేష్ వీరాస్వామి, సంపత్, రవి,ఆనంద్ పాషా తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, ఆగష్టు 14(మనం న్యూస్) :** సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజల నుండి వినతులను అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె.శశాంక స్వీకరించారు. ప్రజల పలు సమస్యల పరిష్కారానికి చేసుకున్న దరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కరించాల న్నారు. ఈ సందర్భంగా పెద్ద వంగర మండలం గంట్లకుంట గ్రామానికి చెందిన యాకేష్ తనకు సంవత్సరం వయసు కలిగిన పాప కలదని పుట్టుకతోనే తలసేమియా వ్యాధితో బాధపడుతున్నదని రక్త మార్పిడి కై బెనిఫిషరీ సర్టిఫికేట్ ఇప్పించగలరని కోరారు.కేసముద్రం మండలం ఈదుల పూసపల్లికి చెందిన కాలేరు ప్రభావతి తను బీదరాలునని గృహలక్ష్మి పథకం ద్వారా తనకు లబ్ధిని చేకూర్చాలని దరఖాస్తులు సమర్పించారు.గార్ల మండలం బాలాజీ తండా గ్రామ పంచాయతీకి చెందిన సిద్ధ బోయిన వరలక్ష్మి తనకు పంపిణీ చేసిన పోడు పట్టాలో తప్పులను సరిచేసి ఇప్పించగలరని కోరారు.పట్టణంలోని వి.ఎస్. లక్ష్మీపురానికి చెందిన వెంకన్న తను వికలాంగుడని అతి బీద కుటుంబానికి చెందిన వాడనని తనకు భూమి గానీ, ఆస్తులు గాని లేవని దళిత బంధు ద్వారా సెంట్రింగ్ షాప్ పెట్టుకోవడం తనకు సహాయం చేయగలరని కోరారు.కొత్తగూడ మండలం జంగవాని గూడెం గ్రామానికి చెందిన చెన్నూరి మహేందర్ తను ఆర్థికంగా ఎటువంటి ఆసరా లేకుండా జీవిస్తున్నానని స్వచ్ఛంద సంస్థలలో పనిచేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహించానని పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించానని తన ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుకునేందుకు దళిత బంధు పథకాన్ని అర్హునిగా గుర్తించి లబ్ధి చేకూర్చాలని కోరారు.సోమవారంనాడు నిర్వహించిన ప్రజావాణిలో 97 దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు వెంటనే చర్యలకై ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జడ్పీ సీఈఓ రమాదేవి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# డోర్నకల్ నియోజకవర్గం పై కాషా జండా ఎగరేస్తాం

## –బిజెపి నాయకులు గుగులోత్ దేవిక నాయక్,బాణోత్ ప్రభాస్ నాయక్...



**దంతాలపల్లి, ఆగస్టు 14(మనం న్యూస్):** మండలం కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్,డోర్నకల్ బీజేపీ టికెట్ కొరకు ఆశిస్తున్న ఆశావహులు రాష్ట్ర మహిళ మోర్చా నాయకురాలు గుగులోత్ దేవిక నాయక్,నియోజకవర్గ నాయకులు బాణోత్ ప్రభాస్ నాయక్, మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం బిజెపి నే అని రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ మెజార్టీ గెలిసి డోర్నకల్ నియోజకవర్గం పైన కాషాయ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు. డోర్నకల్ నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఏ గ్రామంలో పర్యటించిన గ్రామస్తులు అభివృద్ధి చేయలేదని అడ్డుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం అన్నారు ఒక గ్రామంలో నా పెన్షన్ ఎందుకు కట్ చేశారని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ ని ప్రశ్నిస్తే అతనిపై క్రిమినల్ కేసులు బనాయించి జైలుకు పంపారని అన్నారు. సుమారు 30 సంవత్సరాలుగా ఇక్కడ శాసనసభ్యులుగా ఉన్న డోర్నకల్ నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. గ్రామాల్లో ప్రజలు బిజెపి పార్టీకి బిజెపి నాయకులకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా దంతాలపల్లి మండల కేంద్రంలో 75 మొక్కలను నాటామన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క భారతీయుడు తమ తమ ఇళ్లలపై జాతీయ జెండాలను ఎగరవేసి దేశభక్తిని చాటుకోవాలని మన ప్రధాని నరేంద్ర మోడీ గారు ఇచ్చిన పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారూ మాజీ జెడ్పిటిస,డోర్నకల్ నియోజకవర్గం కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొరిపెల్లి సందీప్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎంపిపి శివాజీ చౌహాన్ జన్మదిన వేడుకలు



**గార్ల , ఆగస్టు 14(మనం న్యూస్):** గార్ల ఎంపిపి మూడు శివాజీ చౌహాన్ జన్మదిన వేడుకలను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ సభ్యరాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ సమక్షంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీ ఎదుట ఎమ్మెల్యే హరిప్రియ 3 కెజిల కేకును కట్ చేయించి ఎంపిపి శివాజీ చౌహాన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపిపి తన జన్మదినాన్ని పురస్కరించుకొని బిఎస్ఎస్ స్కూల్ లో విద్యనభ్యసిస్తున్న అనాథ పిల్లలకు బట్టలకు పుస్తకాల కొరకు15 వేల రూపాయల విరాళం ప్రకటించారు. రాతిస్థంబం బజారులో ఇటీవల భారీ వర్షాలకు ఇంటి గోడ కూలిపోయి నిరాశ్రయురాలైన కంద్రాతి అన్నపూర్ణకు 50 కెజిల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గార్ల మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఎంపిటీసి శీలంశెట్టి రమేష్, లింగాల ఉమేష్, కోఆప్షన్ సభ్యులు ఖదీర్ బాబా, రైతు బంధు మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షులు మోతీలాల్, పట్టణ అధ్యక్షులు గాజుల గణేష్, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు ఎంపిటీసిలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు న్యాయం చేకూర్చే విధంగా సేవలు చేయాలి : ఎస్పి శరత్ చంద్ర పవార్



**మహబూబాబాద్, ఆగస్టు 14(మనం ప్రతినిధి):** ఫిర్యాదు దారులకు న్యాయం చేకూర్చే విధంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. సోమవారం నాడు మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎస్పీ వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి సంభందిత అధికారులకు సూచించారు. ప్రతి రోజు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని బాధితులు నుండి ఫిర్యాదులు స్వీకరించేందుకు ఉదయం 11:00 నుండి 2 వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని ఎస్పీ తెలిపారు.ప్రజల రక్షణ కోసమే అనునిత్యం పోలీసులు పనిచేస్తున్నారని సమస్యలు పరిష్కరించడంలో పోలీసులు ముందుండి ప్రజలకు న్యాయం జరిగేలా చూడటమే పోలీసుల కర్తవ్యం అని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా ప్రతి పోలీసు అధికారి పనిచేయాలని బాధితుల ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఎస్పి ఆదేశించారు.

# నిస్వార్ధ సేవకు నిదర్శనం హోంగార్డుల విధులు

## ఎస్పీ శరత్ చంద్ర పవార్



**మహబూబాబాద్, ఆగస్టు 14(మనం ప్రతినిధి):** నిస్వార్ధ సేవకు నిలువెత్తు నిదర్శనం హోంగార్డుల విధులని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. సోమవారంనాడు సుదీర్ఘకాలం పోలీస్ డిపార్ట్మెంట్ కు సేవలందించి పదవీ విరమణ పొందిన హోంగార్డు ఆఫీసర్ సీ.హెచ్ లక్ష్మి నారాయణని ఎస్పీ శరత్ చంద్ర పవార్ శాలువాతో సన్మనించారు. సుఖసంతోషాలతో జీవించాలని హోంగార్డులు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏ.అర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్ , అర్.ఐ భాస్కర్, అర్.ఎస్.ఐ పుల్ల రావు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరికుంట్లలో వైభవంగా బోనాలు



**దంతాలపల్లి, ఆగస్టు 14(మనం న్యూస్):** మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో బోనాల పండగ జిల్లాలో ఎక్కడ జరగని విధంగా రెండురోజులపాటు అంగరంగ వైభవంగా జరుపుతారు,ఇది పూర్వం నుండి ఆనవాయితీగా వస్తున్న ఆచారం ఒకరోజు ముందు ముత్యాలమ్మ తల్లికి బోనాలను సమర్పించి,బోనాలను రోజు మొత్తం దేవుని ముందు ఉంచుతారు,మరుసటి రోజు యటపోతులు, కోడిపుంజులతో మొక్కులు చెల్లించు కుంటారు, ఇంకేం కావాలి తల్లికి బట్టుగూడి ముత్యాలికి అంటూ ఆట పాటల తో,గుడిచుట్టు ప్రజలకు ఉన్న వాహనాలను తిప్పుతారు అంగరంగ వైభవంగా నృత్యాలు చేస్తారు,శివసత్తుల నృత్యాల తో జిల్లాలో ఏక్కడ ఏ గ్రామంలో జరుగని విధంగా మొక్కులు చెల్లించుకుంటు ఆనొంధోత్సవాల మధ్య పండగ జరుపుకున్నారు

## జర్నలిస్టులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వినతి



**తొర్రూరు, ఆగస్టు 13 (మనం న్యూస్):** తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఏండ్ల తరబడి వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి వెంటనే డబుల్ బెడ్ రూములు మంజూరు చేయాలని తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తొర్రూరు ఆర్డీవో నరసింహారావు కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రెండు పడకల గదులను అందజేస్తున్న నేపథ్యంలో తొర్రూరు మున్సిపాలిటీలోనీ అన్నారం రోడ్ లో నిర్మిస్తున్న రెండు పడకల గదుల ఇండ్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో అందజేసే క్రమంలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు బదులగా కొంతమందిఅర్హత లేనివారు అనర్హులైన జర్నలిస్టులు కానీ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం ఉన్నవారు 2004 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు హయాంలో 13 మంది జర్నలిస్టులు జర్నలిస్టుల కోటాలో స్థలాలు ఇల్లు పొందిన వారు ఒక పత్రిక నుండి ఒకరి పేరు కంటే ఎక్కువమందికి కేటాయించడం స్థానికేతర్లకు బంధుమిత్రులకు ప్రాధాన్యత కల్పించడం ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు కేటాయించుకోవడం కనీసం 3సంవత్సరాల అనుభవం లేని వారికి కేటాయిస్తూ గోప్యంగా జాబితాను ఏర్పాటు చేయడం చాలా దురదృష్టకరమని అర్హులైన తోటి వర్కింగ్ జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతినే విధంగా పక్షపాతం వహిస్తూ కొంతమంది జర్నలిజం పేరుతో ఆర్థికపరమైన లాభాలను ఆశిస్తూ అనుచరులకు లబ్ధి చేకూర్చుకోవాలనుకుంటున్నారని అధికారులు కూడా మభ్యపెడుతు పారదర్శకత వహించాల్సిన తహసిల్దార్ ఆర్డీవోలు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితా పేర్లను చూపించకపోగా ఏలాంటి సమాచారం ఇవ్వకపోవడం వెనుక రహస్యాౕ ఏంటంటూ వ్యక్తిగతంగా దరఖాస్తులను స్వీకరించకుండా రహస్య ఒప్పందాలతో కొంతమంది ఇచ్చిన పేర్లనే పట్టాలు జారీచేసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్న వారుఇప్పటికైనా దూరదృష్టితో పారదర్శకతతో ఆహార భద్రత కార్డులు ఉన్న నిజమైన అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు మౌఖిక విధానం ద్వారా అసలైన జర్నలిస్టులను గుర్తించి రెండు పడకల గదులను కేటాయించవలసిందిగా కోరుకుంటు త్వరలో మంత్రి ఎర్రబెల్లిని మరియు జిల్లా కలెక్టర్ ను కలుస్తామని ఇట్టి విషయాలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని తోటి వర్కింగ్ జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల వర్కింగ్ జర్నలిస్టులు మహమ్మద్ అమీర్, వెల్తూరి పూర్ణ రామచందర్, పెందోట కిషన్ రావు,గూడెల్లి యాకయ్య, పాండుల బిక్షపతి మరియు కొమ్ము దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నవశకానికి నాంది బిఆర్ఎస్

### కేసిఆర్ నాయకత్వమే దేశానికి శ్రీరామ రక్ష

### రాముతండా సర్పంచ్ నునవత్ భద్రు



**డోర్నకల్, ఆగస్టు 14 (మనం న్యూస్):** దేశానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని రాముతండా గ్రామ సర్పంచ్ నునావత్ భద్రు పేర్కొన్నారు. సోమవారం ఆయన మనం విలేకరితో మాట్లాడుతూ 'ఉద్యమ నాయకుడు కేసిఆర్ నాయకత్వంలో ఉప ప్రాంతీయ పార్టీ గా మొదలైన టిఆర్ఎస్ పార్టీ ప్రస్థానం గాంధేయ మార్గంలో రాష్ట్రాన్ని సాధించుకుని అతి పెద్ద ప్రాంతీయ పార్టీగా అవతరించిందని.ఉద్యమ నేత కేసిఆర్ నాయకత్వంలో అధికారంలోకి వచ్చి.. తెచ్చుకున్న కొత్త రాష్ట్రం అనతి కాలంలోనే దేశానికే ఆదర్శంగా నిలిచిందని.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా,రైతు సంక్షేమ పరిపాలన యావత్ దేశం ఆసక్తిగా గమనిస్తోంది .రైతులు,పేదలు రెండు కళ్ళుగా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వాన్ని యావత్ భారతావని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు.రైతు బంధు,రైతు భీమా, 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్,కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, ఆసరా పెన్షన్లు,దళిత బంధు, వైకుంఠదమలు .రైతువేదికలు. పట్టణమరియుపల్లెప్రకృతివనలు.రైతుబంధు.కెసిఆర్ కిట్టు . కార్పొరేట్కళాశాలలకుదీటుగామోడల్.గురుకుల . రెసిడెన్షియల్ కళాశాలలు.సబ్బండ వర్గాల సంక్షేమం లాంటి ఎన్నో సంస్కరణల పథకాలతో తెలంగాణను అభివృద్ధిలో పరుగులు పెట్టించిన కేసిఆర్.. దేశ రాజకీయాల్లోకి వస్తే మా ప్రాంతంలో కూడా తెలంగాణ లాంటి అభివృద్ధి జరుగుతుందని వివిధ రాష్ట్రాల ప్రజలు బహిరంగంగానే తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ ఉన్నారని కేసిఆర్ ని కెసిఆర్ ని ఆహ్వానిస్తున్నారని.లౌకిక దేశాన్ని మత విద్వేశంతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ వైఖరి పట్ల,బీజేపీ మోడీ పాలన పట్ల దేశప్రజలు విసుగు విసుకు చెందారని.బీజేపీ ఇచ్చిన ఎన్నికల హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదు.పైగా ప్రభుత్వ రంగ సంస్థలు అమ్ముతూ,నిత్యావసరాల ధరలు పెంచుతూ,ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తూ.. అన్ని వర్గాల దేశ ప్రజల నడ్డి విరుస్తున్నారు.యావత్ దేశాన్ని అదోగతి పాలుజేసింది బీజేపీ పాలన అని.దీన్ని క్షుణ్ణంగా గమనించిన ప్రజలు రానున్న రోజుల్లో గాంధేయ మార్గంలో నడిచే కేసిఆర్ లాంటి నాయకుడు,తెలంగాణ మోడల్ అభివృద్ధి పాలన కావాలని బలంగా కోరుకుంటున్నారు అని.యావత్ దేశ ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రి కేసిఆర్ 'భారత్ రాష్ట్ర సమితి' తో దేశ రాజకీయాల్లోకి రావడం హర్షణీయం.. కేసిఆర్ జాతీయ పార్టీ ప్రకటన తర్వాత దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.దేశ ప్రజల ఆదరాభిమానాలు,మద్దతు కెసిఆర్ కు ఉంటుంది. కచ్చితంగా బిఆర్ఎస్ దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తుందని.భారతదేశ దిశా దశ మార్చే సత్తా కేవలం కేసిఆర్ తో మాత్రమే సాధ్యం అవుతుందని.దేశానికి కేసిఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష.' అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నాయకురాలు విజయలక్ష్మి విస్తృతస్థాయి పర్యటన



**ఇల్లందు, ఆగస్టు 14 (మనం న్యూస్) :** ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు విజయలక్ష్మి ఆదివారం ఇల్లందు మండలం తో పాటు గార్ల మండలంలోబానోత్ విజయ లక్ష్మి .గార్ల .వెంకటాపురం. పిక్లీ తండా. కంసల్ తండా. గుడి తండా. గ్రామాలలో కాంగ్రెస్ నాయకురాలు బానోతు విజయలక్ష్మి విస్తృతంగా పర్యటించారు.గ్రామంలో ప్రజల కష్టాలు తెలుసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏ విధంగా లబ్ధి చేకూరుస్తాను వారికి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తు పాదయాత్ర కొనసాగించారు.వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎవరు అధైర్య పడద్దని అందరికీ కాంగ్రెస్ అండగా ఉంటుందని అభయ హస్తం మీకు రక్షగా ఉంటుందని హామీ ఇచ్చారు. విజయలక్ష్మి ఆమెతో పాటు భర్త బానోత్ కిషన్ నాయక్, సర్పంచ్ హనుమంతు, రామారావు, దేవ్ సింగ్,పంతులు,సునీల్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకానికి దరఖాస్తుల స్వీకరణ

**మహబూబాబాద్, ఆగస్ట్ 14(మనం ప్రతినిధి):** 2023-24 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణా ప్రభుత్వం విదేశీ విధ్యాలయములల్లో ఉన్నత విద్యను అభ్య సించేందుకు షెడ్యుల్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుచున్న 'అంటేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము' ద్వారా షెడ్యుల్ కులములకు చెందిన విద్యార్థులకు 20 లక్షల రూపాయల స్కాలర్ షిప్ అందించుటకు ఎస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సోమవారంనాడు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. యు. యస్.ఎ యు కె ఆస్ట్రేలియా కెనడా సింగపూర్ జర్మని జపాన్ సౌత్ కొరియా న్యూజిలాండ్ విశ్వ విద్యాలయములల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సులల్లో చదువాలనుకుంటున్న ఎస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పెడ్యుల్ కులాల అభివృద్ధి అధికారి తెలిపారు. విద్యార్థులు 30-09-2023 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని ఆసక్తి గల యస్సీ విద్యార్థులు ఇట్టి సదవకాశమును వినియోగించుకోగలరని తెలియజేశారు. తెలంగాణకు చెందిన యస్సీ కులమునకు చెందినవారు సంవత్సర ఆదాయము 3.00 లక్షలకు మించకుండ ఉండాలని పి.జి చదవడానికి పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ఫస్ట్ క్లాస్ మార్కులు వచ్చి ఉండాలని టిఒఈఎఫ్ఎల్/ఐఇఎల్టిఎస్/జిఆర్ఇ/జిఎమ్ఏటి నందు అర్హత కలిగి ఉండాలని పాస్ పోర్ట్ నందు విసా అర్హత కలిగి ఉండాలని విదేశీ విశ్వ విద్యాలయము నందు అడ్మిషన్ పొంది ఉండాలని ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకము నకు అర్హులని తెలిపారు.కావున జిల్లాలోని అర్హులైన యస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, నిర్దిష్ట మైన ఫార్మాట్లో అవసరమైన డాక్యుమెంట్లతో విద్యార్థులు ధరఖాస్తూ చేసుకోవాలని ఈ పథకం నకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ పాస్ వెబ్ సైట్లో లో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఎస్సీలను కించపరిచే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే రెడ్యా నాయక్

### వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

### బియస్పి జిల్లా ఇంచార్జి యల్.విజయ్ కాంత్



**డోర్నకల్ , ఆగస్టు 14 (మనం న్యూస్):** డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ డోర్నకల్ నియోజకవర్గ మండలాల్లోని గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ నినాదంతో విస్తృత పర్యటన సందర్భంగా బురుడుపాడు గ్రామంలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఎస్సీల కులస్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడాన్ని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ ఎల్.విజయ్ కాంత్ ఖండించారు. తమకు డబుల్ బెడ్ రూములు మంజూరు చేయాలని,దళిత బంధు ఇవ్వాలని తమ సమస్యలు పరిష్కరించాలని, ఎమ్మెల్యేని అడిగినందుకు కోపంతో ఎస్సి కులస్తులపై మీరు మాదిగోళ్ళు మీకు 500 రూపాయలు ఉంటే సార తాగుతారు,గొడ్డును కోసుకొని తింటారు,మీకెందుకు దళిత బంద్ ఇవ్వాలి,అంటూ నీచంగా మాట్లాడారని అన్నారు. తాను కూడ గిరిజనుడు అనే విషయాన్ని మర్చిపోయి ఎస్సీలను ఇలా దారుణంగా నీచంగా అవమానకరంగా మాట్లాడారాని,ఎస్సీలు అంటే రెడ్యానాయక్ గారికి ఎందుకు అంత చిన్న చూపు అని మండిపడ్డారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెట్టిన రిజర్వేషన్ వల్ల ఎమ్మెల్యే అయ్యారని గుర్తు చేశారు.వెంటనే ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఎస్సీ కులస్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అర్హులైన వారికి మూడు ఎకరాల భూమి, దళిత బంధు,డబల్ బెడ్రూమ్స్ ఇవ్వాలని లేనియెడల బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

### మహనీయుల స్ఫూర్తితో

# అద్భుత ప్రగతి

మొదటి పేజీ తరువాయి)

పాటు ఆర్థిక వృద్ధి రేటును కూడా రికార్డు స్థాయిలో పెంచుకుంటున్న ఘనత కూడా తెలంగాణా దేనని అన్నారు. ఉత్పత్తి రంగాలకు పెద్దపీట వేస్తూ దూసుకుపోతుందన్నారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కూడా సీఎం కేసీఆర్దేనని అన్నారు. నేడు పెద్ద ఎత్తున ధాన్యం ఉత్పత్తి చేస్తూ దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ నిలిచిందన్నారు. 9 ఏళ్లలోనే 2.30 కోట్ల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఇంత అభివృద్ధి జరిగిందని నామ అన్నారు రైతుల పండిరచిన ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తున్న రాష్ట్రం దేశంలో ఒక్క తెలంగాణ మాత్రమేనని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఈనాటి వరకు రూ. 1లక్షా33 వేల కోట్ల ఖర్చు చేసి,722.92లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందని నామ పేర్కొన్నారు.